**WANTED REPORTER**

వాయిస్ టుడే దిన పత్రికకు మరియు వాయిస్ టుడే ఛానల్‌కు జిల్లా ఇన్చార్జిలు, నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు మున్సిపల్, మండల్ రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి ఉన్న వారు సంప్రదించండి

7386416560, 9491006518

వాయిస్ టుడే

www.Voicetodaynews.com

https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, ఏప్రిల్ 30, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## నేడు రాష్ట్రానికి మోదీ

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో... బీజేపీ నిర్వహిస్తున్న ప్రచారాన్ని మరింత ఉధృతం చేయడంలో భాగంగా మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి రానున్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ఉమ్మడి మెదక్ జిల్లా పరిధి అందోల్ నియోజకవర్గం అల్లాదుర్గ్‌లోని ఐబీ చౌరస్తా వద్ద జరగనున్న జహీరాబాద్–మెదక్ జనసభలో ప్రధాని పాల్గొంటారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, మెదక్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎం.రఘునందన్ రావులకు మద్దతుగా అక్కడ ప్రచారం - మిగతా 2వ పేజీలో

# ఢిల్లీ పోలీసులకు నేను బెదిరేది లేదు..



### బీజేపీని ప్రశ్నించినందుకే నోటీసులు

కర్ణాటక ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ స్పష్టీకరణ

బీజేపీకి 400 ఎంపీ సీట్లు ఇస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని మరోసారి వ్యాఖ్య

సోషల్ మీడియాలో బీజేపీని ప్రశ్నించినందుకు నాకు, గాంధీభవన్ నేతలకు ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. 400 సీట్లు ఇవ్వాలని బీజేపీ నాయకులు పదే పదే కోరుతున్నారు. అదే జరిగితే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను పూర్తిగా లేకుండా చేస్తారు.

- 2లో

## అమిత్ షా డీప్‌ఫేక్ వీడియో కేసులో రేవంత్‌కు నోటీసులు



- అమిత్ షా ఫేక్ వీడియో దేశమంతా వైరల్ కావడంతో కేంద్ర హోంశాఖ సీరియస్
- టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌కు 91/160 సీఆర్‌పీసీ కింద నోటీసులు
- మరో నలుగురు టీపీసీసీ సోషల్ మీడియా బాధ్యులకూ..
- గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇచ్చిన ఢిల్లీ పోలీసులు

- 2వ పేజీలో

## సీఎం బహిరంగ క్షమాపణలు చెప్పాలి

ఆర్ఎస్ఎస్, బీజేపీపై రేవంత్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

అవసరమైతే కోర్టుకు ఈడుస్తాం.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

బీజేపీలో చేరిన పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేత, పెద్దిరెడ్డి తదితరులు



**హైదరాబాద్:** రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ (ఆర్ఎస్ఎస్), బీజేపీలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పి, వాటిని వెనక్కి తీసుకోవాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌పై ఆయ న చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవవి అని, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఖండించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి కనీసం ఏ ఆధారం లేకుండా మాట్లాడటం క్షమించరాని నేరమని, అవసరమైతే ఆయనను కోర్టుకు ఈడుస్తామన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రసంగ వీడియోను మార్ఫింగ్ చేయడం నేరమని, వాటిని ఏకంగా కాంగ్రెస్ పార్టీ అఫీషియల్ సోషల్ మీడియా పేజీలో పోస్ట్ చేయడమంటే దిగజా రుడుతనమేనని చెప్పారు. ఇది దేశ భద్రతకే ప్రమాదమని, రిజర్వేషన్లు పోతాయంటూ చేసిన వ్యాఖ్యల తో బడుగు బలహీనవర్గాల ప్రజల్లో ఉద్రిక్తతలు రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని, దీనిపై కోర్టుకు వెళ్లేందుకు - 2వ పేజీలో

## పంట నష్టం పరిహారానికి ఈసీ గ్రీన్ సిగ్నల్

రైతులకు మొదటి విడత నష్టానికి సర్కారు సాయం.. రూ.15.81 కోట్లు అందజేయాలని నిర్ణయం

**హైదరాబాద్:** గత నెల వడగళ్లు, అకాల వర్షాలతో జరిగిన నష్టానికి రైతులకు పరిహారం చెల్లింపునకు ప్రభుత్వానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చినట్లు వ్యవసాయశాఖ వర్గాలు తెలిపాయి. దీంతో చెల్లింపుల ప్రక్రియ జరుగుతుందని అధికారులు తెలిపారు. మార్చిలో వడగళ్లు, అకాల వర్షాలకు 15,814 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయశాఖ నిర్ధారించిన సంగతి తెలిసిందే. మొత్తం పది జిల్లాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు వ్యవసాయశాఖ పేర్కొంది. 15,246 మంది రైతులకు చెందిన వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయి. వారందరికీ ఎకరాకు రూ.10 వేల చొప్పున మొత్తం రూ.15.81 కోట్లు పరిహారం అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, గత ప్రభుత్వ హయాంలో గతేడాది ఒకసారి తీవ్రమైన వర్షాలతో పంటలకు నష్టం జరిగినప్పుడు ఎకరాకు రూ. 10 వేలు పరిహారం ఇచ్చిన సంగతి తెలిసిందే. అదే తరహాలో ఇప్పుడు కూడా పరిహారం ఇవ్వాలని నిర్ణయించారు.

## కూటమి నేతలు అయితే జైలు, లేకుంటే బెయిల్

మానుకోట, కొత్తగూడెం సభల్లో ప్రసంగించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు



**మహబూబాబాద్ అర్బన్/ చుంచుపల్లి/ నిజాంపేట:** బీజేపీ గెలిస్తే నరేంద్రమోదీ ప్రధాని అవుతారని చెబుతున్నామని.. మరి ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి ఎవరో కాంగ్రెస్ నాయకులే చెప్పాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా ప్రశ్నించారు. ఇండియాకూటమి నేతల్లో కొందరు జైల్లో ఉంటే.. మరికొందరు బెయిల్ మీద ఉన్నారని విమర్శించారు. మోదీతో రాహుల్‌గాంధీ ఏ మాత్రం సరితూగరని.. మరోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని చెప్పారు. రిజర్వేషన్లపై అమిత్‌షా మాటలను వక్రీకరించి, ఫేక్ వీడియోలు తయారు చేయించి ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మహబూబాబాద్, కొత్తగూడెంలో నిర్వహించిన బీజేపీ సభల్లో జేపీ నడ్డా మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "ఇండియా కూటమి నేతల్లో కొందరు జైల్లో ఉంటే.. మరికొందరు బెయిల్ మీద ఉన్నారు. హేమంత్ సోరెన్, కేజ్రీవాల్‌తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వంటి వారు జైల్లో ఉన్నారు. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ కుంభకోణాల్లో కూరుకుపో యింది. మళ్లీ కాంగ్రెస్ పాలన వస్తే అవినీతి, అక్రమాలు పెరిగిపోతాయి. తెలంగాణ ప్రజలు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు తగిన గుణపాఠం చెప్పాలి.

**మోదీతోనే సుభిక్ష పాలన..:** దేశంలో సుభిక్ష పాలన సాగాలంటే ప్రధాని మోదీతోనే సాధ్యం. మోదీ శక్తిమంతమైన నాయకుడు కాబట్టే గత పదేళ్లలో దేశం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతోంది. పదేళ్లలో రైల్వే వ్యవస్థను ప్రక్షాళన చేశాం. కేంద్రం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు పేదలకు ఎంతో అండగా నిలుస్తున్నాయి. బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్లలో దేశం - 2వ పేజీలో

## రిజర్వేషన్ల రద్దుపై ప్రమాణానికి సిద్ధమా?



**కరీంనగర్ టౌన్:** కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. సోమవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఓడిపోతారనే భయంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కై ఒకే స్వరాన్ని విన్పిస్తూ ప్రజల్లో భయందోళనలు సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయా నేతలకు సవాల్ విసిరారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుగుణంగా రిజర్వేషన్లను బీజేపీ ప్రభుత్వం యథాతథంగా కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ మాటకు తాము కట్టుబడి ఉన్నామని, ఇదే విషయంపై బీజేపీ పక్షాన తాను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నా నని ప్రకటించారు. ఈ ప్రమాణానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని కూడా ఒప్పించి - 2వ పేజీలో

## రేవంత్‌ను ఎందుకు అరెస్టు చేయరు?: హరీశ్



**సదాశిపేట(సంగారెడ్డి):** తప్పుడు, గోబెల్స్ ప్రచారం కేసులో సీఎం రేవంత్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా సదా శివపేటలో జరిగిన రోడ్‌షోలో ఆయన ప్రసంగించారు. ముఖ్యమంత్రికి ఢిల్లీ పోలీసులు ఇచ్చిన నోటీసు లపై ఆయన స్పందించారు. తప్పుడు, గోబెల్స్ ప్రచారం చేసినందుకు రేవంత్‌కు నోటీసులు ఇచ్చారనీ. ఈ కేసుకు సంబంధించి అస్సాంలో ఇప్పటికే ఒకరిని అరెస్టు చేశారని, మరి రేవంత్‌ని ఎందుకు చేయ రని ప్రశ్నించారు. ఒకవేళ అరెస్టు చేయకపోతే మోదీ, రేవంత్‌ల దోస్తానా బయటపడినట్లేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని మోసం చేసిందనీ, ఓట్ల కోసం వస్తే కాంగ్రెస్ నేతలను చీపుర్లతో తరిమికొట్టాలని - 2వ పేజీలో

## కేంద్రంలో సంకీర్ణం.. బీఆర్ఎస్ కీలకం

### ఖమ్మం బస్సు యాత్రలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

- ఎన్నికల్లో 400, 370 కాదు..
- 200 సీట్లు కూడా దాటవు
- బీఆర్ఎస్ 12 సీట్లు గెలవబోతోంది
- మోదీ గోదావరిని ఎత్తుకుపోతమంటే కిషన్‌రెడ్డి, రేవంత్‌ఎందుకు మాట్లాడ్తలేరు?..
- నేనైతే నా తల తెగినా ఇందుకు ఒప్పుకోనని చెప్పిన..
- మా వరి కోతలు.. కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోతలు..
- కరెంట్ పోతోందంటుంటే భట్టి విక్రమార్క వట్టి విక్రమార్కలా మాట్లాడుతున్నడు
- మళ్లీ విజృంభిద్దామని, అభివృద్ధి చేసుకుందామని పిలుపు



**ఖమ్మం:** 'కేంద్రంలో బీజేపీ గోవిందా.. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి 400, 370 సీట్లు ఏమీ వస్తలేవు. 200 సీట్లు కూడా దాటే పరిస్థితి లేదని యావత్ ప్రపంచం కోడై కూస్తోంది. రాష్ట్రంలో ఇవ్వాళ ఆరో రోజు యాత్ర చేశా. ఎక్కడికి పోయినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. 12 పార్లమెంట్ సీట్లు బీఆర్ఎస్ గెలవబోతోంది. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతోంది. ఆ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కీలకంగా మారనుంది. మీరు నామా నాగేశ్వరరావును ఎంపీగా గెలిపిస్తే సంకీర్ణంలో ఆయన కేంద్ర మంత్రి అవుతారు. తెలంగాణ రాష్ట్రానికి, ఖమ్మం జిల్లాకు చాలా పెద్ద మేలు జరిగే అవకాశం ఉంటుంది. నరేంద్రమోదీ దాడి నుంచి, చేతకాని, చేవలేని కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి మన గోదావరిని రక్షించుకోవాలన్నా.. కృష్ణాను రక్షించుకోవాలన్నా.. మన నిధులు మనం తెచ్చుకోవాలన్నా.. హక్కులు సాధించుకోవాలన్నా. బీఆర్ఎస్ అయితేనే పేగులు తెగేదాకా కొట్లాడుతుంది..'అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సుయాత్ర సోమవారం వరంగల్ నుంచి తిరుమలాయపాలెం మీదుగా ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించింది. ఖమ్మం నగరంలో - 2వ పేజీలో

## ఫోన్ ట్యాపింగ్‌తో 39 మంది ఎమ్మెల్యేలు గెలిచారు

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**చేర్యాల(సిద్దిపేట):** ఫోన్ ట్యాపింగ్‌తో 39 మంది ఎమ్మెల్యేలు గెలిచారని, ఈ కేసు విచారణ జరుగుతుందని, త్వరలోనే వారి శాసన సభ సభ్యత్వాలు రద్దు అవుతాయని మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి వ్యవహారంలో మాజీ మంత్రి హరీశ్‌రావు జైలుకెళ్లడం ఖాయమన్నారు. సోమవారం భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డితో కలిసి ఆయన చేర్యాలలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల తర్వాత చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో సోనియా గాంధీని ఒప్పించడంలో తన పాత్ర ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం, ఏప్రిల్ 30, 2024

## సీఎం బహిరంగ క్షమాపణలు చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

కూడా తాము వెనుకాడబోమన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మంథని నియోజకవర్గనేత నారాయణరెడ్డి, కార్మిక సంఘ నాయకుడు కాంతారెడ్డి, భూపాలపల్లి గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేష్ నాయక్‌లతోపాటు, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ బీజేపీ రిజర్వేషన్లు తొలగిస్తుందని, హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటిస్తారని తప్పుడు ప్రచారం చేస్తూ, తలాతోక లేకుండా వ్యవహరిస్తున్నాయని విమర్శించా రు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మజ్లి స్ గెలుపు కోసం ప్రయత్నం చేస్తున్నాయని, బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీపడి చెరోవైపు ఒవైసీ చంక నాకుతున్నాయని మండిపడ్డారు. హామీ ల అమలులో వైఫల్యం చెందిన రేవంత్‌రెడ్డి ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయారని, ఆయ న్ను రైతులు, యువత, మహిళలు, తెలంగాణ సమాజం నమ్మడం లేదన్నారు. రిజర్వేషన్ల విషయంలో బీజేపీపై చేసిన అసత్య ప్రకట నలు, ఆరోపణ లతో ఆయన నిజం స్వరూపం బట్టబయలైందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అనిశ్చిత పరిస్థితిలో ఉండి, నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయి మార్ఫింగ్ వీడియోలతో తప్పు డు ప్రచారం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ అనుసరిస్తున్న విధానాలు నచ్చక బీజేపీలో చేరానని మాజీ మంత్రి పెద్దిరెడ్డి చెప్పారు.

**రెండున్నర నెలల్లో రెండుపార్టీలు..:** వెంకటేశ్ నేత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి చెన్నూరు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. 2019లో అప్పటి టీఆర్ఎస్‌లో చేరి, పెద్దపల్లి నుంచి పోటీ చేసి ఎంపీగా గెలిచారు. మళ్లీ ఎంపీ టికెట్ దక్కదని గ్రహించి, గత ఫిబ్రవరిలో కాంగ్రెస్‌లో చేరారు. అయితే గడ్డం వంశీకృష్ణకు టికెట్ ఖరారు కావడంతో ఆ పార్టీలోనే ఉండి బీజేపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. ఆ పార్టీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్‌ను మార్చి తనకే టికెట్ ఇవ్వాలని బీజేపీ పెద్దలను కోరినా ఆ ప్రయత్నాలు ఫలించలేదు. టికెట్ దక్కలేదని కేవలం రెండున్నర నెలల్లో ఆయన రెండు పార్టీలు మారారు.

## రిజర్వేషన్ల రద్దుపై ప్రమాణానికి సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొస్తానని చెప్పారు.

**డేట్, టైం మీరే ఫిక్స్ చేయండి:** 'డేట్, టైం, వేదిక మీరే ఫిక్స్ చేయండి.. అదే సమయంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైన, సుప్రీం తీర్పున కు వ్యతిరేకమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రమాణం చేసే దమ్ము మీకుందా?' అని సీఎం, కేటీ ఆర్‌లకు బండి సంజయ్ సవాల్ విసిరారు. బండి సంజయ్ అవినీతిపరుడంటూ కేటీఆర్, పొన్నం ప్రభాకర్ చేసిన ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు. 'నేను అవినీతికి పాల్పడితే ఇన్నాళ్లు అధికారంలో ఉన్నది మీరే కదా.. నాపై ఎందుకు చర్యలు తీసుకోలేదు' అని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ భూస్థాపితం కావ డానికి ప్రధాన కారణం కేటీఆరేనని, జనం ఛీ కొట్టినా ఆయ నకు అహంకారం తగ్గలేదన్నారు. పంట నష్టపోయిన రైతుల తరపున, 317 జీవో సవరించాలని ఉద్యోగుల తరపున పోరాడి జైలుకు పోయానని, ప్రజా సమస్యలపై ఐదేళ్లపాటు లాఠీ దెబ్బలు తిని, వందల కేసులు పెట్టినా వెరవకుండా పోరాడానని వెల్లడించారు. 'మీ దృష్టిలో ఇవన్నీ గాలి తిరు గుళ్లా' అని ప్రశ్నించారు. జూన్ 4 తర్వాత జనం బీఆర్ఎస్ పార్టీని పాతాళంలోకి తొక్కబోతున్నారని అప్పుడైనా మీకు బుద్ధి రావాలని కోరుకుంటున్నానని అన్నారు.

## రేవంత్‌ను ఎందుకు అరెస్టు చేయరు?: హరీశ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రామిసరీ నోట్లు, బాండ్‌పేపర్లతో నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికల్లో దేవుళ్లపై ప్రామిస్ చేస్తోందని హరీశ్ విమర్శించారు. వారి మాయ మాటలను నమ్మి ప్రజలు మరోసారి ఓటేస్తే వారి అబద్ధాలు, మోసాలను ఆమోదించినట్లు అవుతుందని, బీఆర్ఎస్‌కు ఓటేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కొట్లాడేందుకు బలం ఇవ్వాలని కోరారు.

## మన పొరపాటు వల్లే రేవంత్ సీఎం

### సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో కేటీఆర్



**కంటోన్మెంట్:** కొడంగల్‌లో 2018 ఎన్నికల్లో ఓడిపోయిన రేవంత్‌రెడ్డి మల్కాజ్‌గిరి ఎంపీ అయ్యి, ఏకంగా సీఎం కాగలిగాడని, ఆనాడు మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ నేతల అలసత్వం, చేసిన పొరపాటే ఇందుకు కారణమని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం సాయంత్రం బోయిన్‌పల్లిలోని మల్లారెడ్డి గార్డెన్స్‌లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రశ్నిస్తానంటూ ఎంపీ అయిన రేవంత్‌రెడ్డి, మోదీని ఏ మేరకు ప్రశ్నించాడన్నారు. మోదీ వ్యాక్సిన్ కనిపెట్టాడన్న కిషన్‌రెడ్డి, కాంగ్రెస్– బీజేపీ ఒక్కటై బీఆర్ఎస్‌ను బొందపెట్టాలన్న బండి సంజయ్, రేవంత్ బీజేపీలోకి వస్తాడన్న అరవింద్ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శిస్తూ వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రైతు రుణమాఫీ విషయంలో రేవంత్‌రెడ్డి చెప్పిన అబద్ధాలను ఎండగట్టాలన్నారు. గతంలో ఈటల రాజేందర్ బీజేపీపై చేసిన విమర్శలను ప్రచారం చేయాలని, మల్కాజ్‌గిరిలో బీజేపీని గెలిపించేందుకే కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థిగా సునీత మహేందర్‌రెడ్డికి టికెట్ ఇచ్చిందన్నారు. బీజేపీ మళ్లీ గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్‌ల ఎత్తేసి, రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదముందన్నారు. బీఆర్ఎస్‌కు 10–12 సీట్లు వస్తే మళ్లీ రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థితి వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కేపీ.వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ అసెంబ్లీ అభ్యర్థి నివేదిత తదితరులు పాల్గొన్నారు. కేటీఆర్ స్పీచ్ ప్రారంభానికి ముందే మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి సభావేదిక నుంచి వెళ్లిపోయారు. దీంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. గత వారం రోజులుగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ ప్రచారంలోనూ మర్రి అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తుండటంతో ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

## కాంగ్రెస్‌లోకి గుత్తా తనయుడు అమిత్



**నల్లగొండ:** శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు గుత్తా అమిత్‌రెడ్డి సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతోపాటు గుత్తా సోదరుడు గుత్తా జితేందర్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరారు. వారిని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెంటపెట్టుకొని సీఎం వద్దకు తీసుకెళ్లి పార్టీలో చేర్పించారు. వారి వెంట ఏఐసీసీ జనరల్ సెక్రటరి రోహిత్ చౌదరి ఉన్నారు. ఎన్నికలకు ముందు అమిత్‌రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. కానీ దక్కలేదు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత నల్లగొండ ఎంపీగా పార్టీ అవకాశం ఇస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. ఆ తర్వాత భువనగిరి, నల్లగొండ నియోజకవర్గాల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయడానికి తనకు అభ్యంతరం లేదని గుత్తా సుఖేందర్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. తదనంతరం చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో పోటీకి దూరంగా ఉన్నట్టు అమిత్‌రెడ్డి ప్రకటించారు.

# అమిత్ షా డీప్‌ఫేక్ వీడియో కేసులో రేవంత్‌కు నోటీసులు

**హైదరాబాద్/న్యూఢిల్లీ:** కేంద్రంలో బీజేపీ మళ్లీ గెలిస్తే రిజర్వేషన్లను రద్దుచేస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నట్టుగా వైరల్ అయిన డీప్‌ఫేక్ వీడియో వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. ఆ వీడియో దేశవ్యాప్తంగా వైరల్ కావడంతో తీవ్రంగా పరిగణించిన కేంద్ర హోం శాఖ.. ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) ద్వారా ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ఆ వీడియోను సోషల్ మీడియాలో పెట్టిన, షేర్ చేసిన వారిపై చర్యలు చేపట్టారు. ఈ మేరకు టీపీసీసీ చీఫ్, సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డికి, పలువురు కాంగ్రెస్ నేతలకు ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. వీడియోను షేర్ చేసిన ఎలక్ట్రానిక్ డివైస్ (మొబైల్/ల్యాప్‌టాప్/ట్యాబ్లెట్)తో సహా మే 1వ తేదీన స్పెషల్ సెల్ కార్యాలయానికి రావాలని నోటీసులో పేర్కొన్నారు. నోటీసులు అందుకున్నవారిలో టీపీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె సతీష్, శివకుమార్ అంబాలా, నవీన్, ఆస్మా తస్లీం ఉన్నారు. వీరికి సంబంధించిన నోటీసులను గాంధీభవన్‌లో కాంగ్రెస్ లీగల్ సెల్ ఇన్‌చార్జి రామచంద్రారెడ్డికి ఇచ్చిన ఢిల్లీ పోలీసులు.. రేవంత్‌కు సంబంధించి టీపీసీసీ అధ్యక్షుడి పేరిట 91/160 సీఆర్‌పీసీ కింద నోటీసులను ఆయన నివాసంలో ఇచ్చినట్టు తెలిసింది. కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో ఉన్న రేవంత్.. తనకు నోటీసులు వచ్చిన విషయాన్ని వెల్లడించారు కూడా.

**సిద్దిపేటలో మాట్లాడిన వీడియో డీప్ ఫేక్‌తో..:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల సిద్దిపేటలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ.. మతపరంగా ముస్లింలకు ఇస్తున్న రిజర్వేషన్లను రద్దు చేస్తామని.. వాటిని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ఇస్తామని వ్యాఖ్యానించారు. అయితే కొందరు ఆ వీడియోను డీప్‌ఫేక్‌తో మార్ఫింగ్ చేశారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్‌షా అన్నట్టుగా ఎడిట్ చేసి.. సోషల్ మీడియాలో పెట్టారు. ఈ వీడియో విపరీతంగా వైరల్ అయింది. ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్)లో కాంగ్రెస్ పార్టీ, టీపీసీసీ, రేవంత్ పేరిట ఉన్న ఖాతాల నుంచి కూడా ఈ వీడియో షేర్ అయింది. దీనిపై బీజేపీ రాష్ట్ర శాఖ ఇక్కడి పోలీసులకు, ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది కూడా. అయితే ఈ వీడియో దేశవ్యాప్తంగా కూడా వైరల్ అవుతుండటం.. ముఖ్యంగా కాంగ్రెస్ సోషల్ మీడియా ఖాతాల ద్వారా విస్తృత ప్రచారంలోకి రావడంతో కేంద్రం హోం శాఖ అలర్ట్ అయింది.

**ఉదయమే గాంధీభవన్‌కు సమాచారం:** అమిత్ షా డీప్‌ఫేక్ వీడియో వ్యవహారానికి సంబంధించి నోటీసులు ఇవ్వడానికి ఢిల్లీ పోలీసులు వస్తున్నారని సోమవారం ఉదయమే గాంధీభవన్‌కు సమాచారం అందింది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఐఎఫ్ఎస్ఓ స్పెషల్ సెల్ ఇన్‌స్పెక్టర్ నీరజ్ చౌదరి నేతృత్వంలోని బృందం గాంధీభవన్‌కు చేరుకుంది. టీపీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె సతీష్, శివకుమార్ అంబాలా, నవీన్, ఆస్మా తస్లీంలకు నోటీసులు ఇవ్వాలని పేర్కొంది. వారి తరఫున కాంగ్రెస్ లీగల్ సెల్ ఇన్‌చార్జి, అడ్వొకేట్ రామచంద్రారెడ్డి ఆ నోటీసులను తీసుకున్నారు. ఎవరి ఫిర్యాదు మేరకు నోటీసులు ఇచ్చారని రామచంద్రారెడ్డి ప్రశ్నించగా.. కేంద్ర హోంశాఖ నుంచి వచ్చిన ఫిర్యాదు అని ఇన్‌స్పెక్టర్ వివరించారు. దీంతో ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని తమకు పంపాలని.. పూర్వాపరాలు పరిశీలించి ముందుకు వెళ్తామని, ఇందు కోసం 15 రోజుల గడువు కావాలని ఇన్‌స్పెక్టర్‌ను రామ చంద్రారెడ్డి కోరారు. ఈ మేరకు రాతపూర్వకంగా విజ్ఞప్తిని అందజేశారు. దీనితో ఢిల్లీ పోలీసులు వెళ్లిపోయారు.

**కాంగ్రెస్ నేతల ఆగ్రహం:** ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చిన విషయం తెలిసి మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, పార్టీ నాయకురాలు శోభారాణి తదితరులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఢిల్లీ పోలీసుల తీరును తప్పు పట్టారు. ఏ వీడియోను ఎవరు, ఎందుకు సోషల్ మీడియాలో పెట్టారో తెలియకుండా, ఎఫ్ఐఆర్ కాపీ కూడా లేకుండా గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇవ్వడం శోచనీయమని పేర్కొన్నారు.

**ఐటీ చట్టం, సీఆర్‌పీసీల కింద కేసు నమోదు చేసి..:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా డీప్‌ఫేక్ వీడియో విషయంలో తగిన చర్యలు చేపట్టాలని కేంద్ర హోంశాఖ 'ఇండియన్ సైబర్ క్రైం కో–ఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ)'ని ఆదేశించింది. ఐ4సీ డిప్యూటీ కమిషనర్ సింకూ శరణ్ సింగ్ ఆదివారమే ఢిల్లీ 'ఇంటెలిజెన్స్ ఫ్యూజియన్ స్ట్రాటజిక్ ఆపరేషన్స్ (ఐఎఫ్ఎస్ఓ)' స్పెషల్ సెల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఐటీ చట్టం సెక్షన్ 66సీ, ఐపీసీలోని 153/153ఏ/465/469/171జీ సెక్షన్ల కింద కేసు (ఎఫ్ఐఆర్ నంబర్ 177/24) నమోదు చేసింది. అమిత్ షా వీడియోను డీప్‌ఫేక్ మార్ఫింగ్ చేసిందెవరు? 'ఎక్స్', ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియా ఖాతాల ద్వారా వైరల్ చేసిందెవరనే దానిపై దర్యాప్తు చేపట్టింది. ఇందులో భాగంగా 91/160 సీఆర్‌పీసీ కింద నోటీసులు జారీ చేసింది. మరోవైపు ఈ వీడియోను వైరల్ చేసిన వారిపై బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనూ చర్యలు చేపట్టారు.

**ఫేస్‌బుక్, 'ఎక్స్'లకూ నోటీసులు**

ఈ వీడియో వ్యవహారానికి సంబంధించి ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) సంస్థలకు కూడా స్పెషల్ సెల్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఎవరు ఆ వీడియోను మొదట పోస్ట్ చేశారు? ఇప్పటివరకు ఎందరు ఆ వీడియోను సర్క్యులేట్ చేశారనే వివరాలను వెబ్ లింకులతో సహా ఇవ్వాలని ఆదేశించారు.

**స్పెషల్ సెల్‌కు చేసిన ఫిర్యాదులో ఏముంది?**

"ఒక సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రసంగించిన వీడియోను మార్చేసి (డీప్‌ఫేక్, ఎడిట్, బోగస్ చేసి) కొందరు వ్యక్తులు ఎక్స్, ఫేస్‌బుక్ పేజీల్లో పోస్ట్ చేశారు. వాస్తవానికి అమిత్ షా మాట్లాడినది వేరు, వాళ్లు పోస్ట్ చేసిన ప్రసంగం వేరు. ఏయే పేజీల్లో (ఎక్స్, ఫేస్‌బుక్) ఆ వీడియోను పోస్ట్ చేశారనేది లింకులతో సహా ఇస్తున్నాం. సమాజాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా అసత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కొందరు భావిస్తున్నారు. అందుకే వాళ్లు అమిత్ షా ప్రసంగాన్ని మార్ఫింగ్ చేసి పోస్ట్ చేశారు. ఆ అసత్య వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ ఎక్స్, ఫేస్‌బుక్ ఖాతాలను నిర్వహిస్తున్న వారిని, వాటికి సంబంధించిన ఇన్‌చార్జులు, నకిలీ వీడియో తో ప్రచారానికి శ్రీకారం చుట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని స్పెషల్ సెల్‌కు చేసిన ఫిర్యాదులో ఐ4సీ డిప్యూటీ కమిషనర్ సింకూ శరణ్ సింగ్ పేర్కొన్నారు. మరోవైపు అమిత్ షా ఫేక్ వీడియో వ్యవహారానికి సంబంధించి చర్యలు తీసుకోవాలంటే బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## కూటమి నేతలు అయితే జైలు, లేకుంటే బెయిల్

(మొదటి పేజీ తరువాయి)



ఆర్థికంగా బలోపేతమైంది. దాదాపు 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం.

**తెలంగాణకు మూడింతల ఆర్థిక సాయం:** తెలంగాణ అభివృద్ధిపై మోదీ ప్రత్యేక దృష్టి సారించారు. మూడిం తల ఆర్థిక సాయం అందించారు. వరంగల్, కరీంన గర్, సిద్దిపేట వంటి పట్టణాల అభివృద్ధికి దాదాపు రూ.2,500 కోట్లు కేటాయించారు. తెలంగాణలో రైల్వేల అభివృద్ధికి రూ.10 వేల కోట్లు ఇచ్చాం. పార్ల మెంట్ ఎన్నికల్లో బీజేపీకి అండగా నిలిచి మూడోసారి నరేంద్ర మోదీని ప్రధానిని చేద్దాం. ఖమ్మం, మహబూ బాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థులు తాండ్ర వినోద్‌రావు, అజ్మీరా సీతారాం నాయక్‌లను గెలిపించాలి" అని కోరారు. ఈ సభల్లో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్, కర్ణాటక ఎన్నికల సహ ఇన్‌చార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ గరికపాటి మోహన్‌రావు, ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేటలో రోడ్‌షో:** ఎన్నికల ప్రచారంలో భాగం గా మల్కాజ్‌గిరి బీజేపీ అ్యభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా ఇచ్చిన ఘనత మోదీదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలాంటి వారు దేశం కోసం పాటు పడేవారు కాదన్నారు. మల్కాజ్‌గిరిలో ఈటెల రాజేందర్, సికింద్రాబాద్‌లో కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అంతకుముందు ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రంలో మళ్లీ నరేంద్రమోదీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని, కాంగ్రెస్ వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. టెర్రరిస్టుల పట్ల నరేంద్రమోదీ సింహస్వప్నం అయ్యారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు డిపాజిట్‌లు రాకుండా చేయాలని పిలుపునిచ్చారు. ఈ రోడ్‌షోలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మాధవీలత, మల్లారెడ్డి, ఆకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు. నడ్డా సమక్షంలో గాజులరా మారం కార్పొరేటర్ రావుల శేషగిరి బీజేపీలో చేరారు.

## నేడు రాష్ట్రానికి మోదీ

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించనున్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామనే విషయాలను మోదీ ప్రస్తావిస్తారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మే 1 (బుధవారం) హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలతకు మద్దతుగా కేంద్ర హోంశాఖ అమిత్ షా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. అదేవిధంగా మే 5న నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా మూడు చోట్ల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారు.


## 10 -12 సీట్లలో సత్తా చాటాలి

### బీజేపీ నేతలకు నడ్డా దిశానిర్దేశం

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పది నుంచి పన్నెండు సీట్లలో గెలిచి సత్తా చాటాలని రాష్ట్ర నేతలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో పార్టీకి మంచి వాతావరణం ఉందని..కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల కంటే అధిక సీట్లు గెలిచే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో డబుల్ డిజిట్‌లో ఎంపీ సీట్లు గెలవడం ద్వారా బీజేపీ చరిత్ర సృష్టించబోతున్నదని తెలిపినట్టు పార్టీవర్గాల సమాచారం. సోమవారం రాత్రి బేగంపేటలోని హరితప్లాజాలో పార్టీనేతలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ భేటీలో జి.కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, వెంకటేష్ నేత, మాధవీలత పాల్గొన్నారు.

## కేంద్రంలో సంకీర్ణం.. బీఆర్ఎస్ కీలకం

(మొదటి పేజీ తరువాయి)



కాల్వొడ్డు నుంచి మయూరి సెంటర్, వైరా రోడ్, జెడ్పీ సెంటర్ వరకు భారీ ర్యాలీ కొనసాగింది. జెడ్పీ సెంటర్‌లో కేసీఆర్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**బీజేపీ వాళ్లకి తెలంగాణ సమస్యలు పట్టవు:** 'తెలంగాణలో పంటలు పంజాబ్‌ను తలదన్నే పరిస్థితికి తీసుకెళ్లాం. 3.50 కోట్ల టన్నుల వడ్లు పండించాం. కేంద్ర ప్రభుత్వం మేము ధాన్యం కొనమని మొండికేసింది. నామా నాగేశ్వరరావు నాయకత్వంలో నాడు ఎంపీలు కేంద్రమంత్రి వద్దకు వెళ్లి ధాన్యం కొనమని అడిగారు. యాసంగిలో కొంచెం నూక అవుతుందని మంత్రికి చెప్పారు. అయితే ఆ మెదడు తక్కువ మంత్రి.. మీ తెలంగాణ ప్రజలను నూకలు తినమనండి అని చెప్పారు. దీనిని నిరసిస్తూ మొత్తం తెలంగాణ కేబినెట్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరం పోయి ఢిల్లీలో ధర్నా చేశాం. అప్పుడు ఒక్క బీజేపీ ఎంపీ కానీ, కాంగ్రెస్ ఎంపీ కానీ నోరు కూడా తెరవలేదు. తెలంగాణ ఓట్లు కావాలి కానీ తెలంగాణ సమస్యలు వారికి పట్టవు..'అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

**రేవంత్ నోటికి మొక్కాలి:** 'మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, ఈనాటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అడ్డగోలు హామీలు ఇచ్చారు. ఆయన నోటికి మొక్కాలి.. వెనకట కూడా కాంగ్రెస్ వాళ్లు చెప్పేది.. దున్నేవాడికే భూమి.. తినేవాడికే విస్తరి.. గీసేవాడికే గుండు.. అమ్మను చూడు ఆవుదూడ బొమ్మను చూడు.. గుద్దో గుద్దు అని. కానీ నిజమైన సంక్షేమం ఈ రాష్ట్రంలో ప్రారంభమైంది ఎన్‌టీ రామారావు వచ్చిన తర్వాతనే. పేదలకు పట్టెడు అన్నం దొరికింది ఆ పుణ్యాత్ముడు చేపట్టిన కిలో రూ.2 బియ్యం ద్వారానే. ఎవరు అవునన్నా.. కాదన్నా ఇది చరిత్ర..'అని బీఆర్ఎస్ అధినేత వివరించారు.

**ఎన్నికల తర్వాత రాజకీయ అనిశ్చితి:** 'రూ.2 లక్షల రుణమాఫీ అని రేవంత్‌రెడ్డి అన్నడు. డిసెంబర్ 9 నాడు మాఫీ చేస్తానన్నడు. అయ్యిందా? భద్రాద్రి రామయ్య, బాసర సరస్వతి, యాదగిరి నరసింహస్వామి మీద ఒట్టు అంటావు.. ఇలా ప్రజలను మోసం చేయడానికి ఎన్ని ఒట్లు పెడతావు. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేయకుంటే రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలి. ప్రతి మహిళకు రూ.2500 వచ్చిందా? వచ్చే ఆశ ఉందా? ఇన్ని రకాలుగా మోసం జరుగుతోంది. ఈ మోసాలపై శాసనసభలో, బయట సభల్లో బీఆర్ఎస్ ప్రశ్నిస్తే కేసీఆర్ నీ గుడ్లు పీకుతా, పండపెట్టి తొక్కుతా.. చర్లపల్లి జైల్లో వేస్తానని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నడు. ముఖ్యమంత్రి మాట్లాడే భాషా ఇది?. పార్లమెంట్ ఎన్నికలైన తెల్లారే రేవంత్‌రెడ్డి బీజేపీలోకి జంప్ కొడతాడని బీజేపీ వాళ్లే చెబుతున్నరు. ఈ మాటలను ఆయన ఒక్కసారి కూడా ఖండించడం లేదు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత భయంకరమైన రాజకీయ అనిశ్చితి రానుంది..' అని బీఆర్ఎస్ అధినేత వ్యాఖ్యానించారు.

# స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్‌కు పిల్లనగ్రోవి గుర్తు కేటాయింపు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 29) : మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైష్ణవి ప్రసాద్ కు పిల్లనగ్రోవి ఎన్నికల గుర్తుగా కేటాయించడం పట్ల శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ హర్షం వ్యక్తం చేశాడు. గతంలో గెలిచినా ఎంపీ అభ్యర్థులు ఎవ్వరు ప్రజలకు అందుబాటులో లేరని, సాధారణ వ్యక్తులు కూడా అందలం ఎక్కే విధంగా, అందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉండే సౌమ్యుడు సామాన్యుడు అయినటువంటి వైష్ణవి ప్రసాద్ గెలుపు కోసం తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. బ్రహ్మశ్రీ పత్రీజీ స్థాపించిన పిరమిడ్ పార్టీ బలపరుస్తున్న స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్ పిల్లనగ్రోవి గుర్తుపై కులమతాలకు అతీతంగా ప్రతీఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# ఓయులో నీరు, విద్యుత్ కొరత కారణంగా సెలవులు అంటూ సర్క్యులర్ జారీ

## ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థులు, రాజకీయ నాయకులు

## స్పందించిన యూనివర్సిటీ రిజిస్ట్రార్

## చీఫ్ వార్డెన్ కు శోకాజ్ నోటీసులు జారీ

సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూలో త్రాగడానికి మంచినీరు, కనీస అవసరాల కి నీటి సదుపాయం కల్పించట్లేదని శనివారం రోజు అర్ధరాత్రి వరకు విద్యార్థులు రోడ్డుపై బైఠాయించిన సంఘటన నీ దృష్టిలో ఉంచుకొని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని హాస్టళ్లకు, మెస్ లకు వేసవి నేపథ్యంలో నీటి, విద్యుత్ కొరత కారణంగా సెలవులు ప్రకటించినట్లు అధికారులు నోటీసు జారీ చేశారు. దీనిపై విద్యార్థులు, పలువురు రాజకీయ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూనివర్సిటీ చరిత్రలో ఏనాడూ నీరు, విద్యుత్ కొరత నేపథ్యంలో సెలవులు ప్రకటించలేదని మండిపడ్డారు. దీనిపై చీఫ్ వార్డెన్ డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్ ను వివరణ కోరగా, అన్ని యూనివర్సిటీల్లో సెమిస్టర్ పరీక్షల అనంతరం వేసవి సెలవులు ఇవ్వడం సాధారణమేనని చెప్పారు. ఓయూలోనూ ఎన్నో ఏళ్లుగా ఇదే కొనసాగుతోందని పేర్కొన్నారు. అన్ని హాస్టళ్లలో విద్యుత్, ఇతర మరమ్మత్తు పనులు చేయాల్సి ఉంటుందని, ఆ నేపథ్యంలో సెలవులు ఇచ్చామని వివరించారు. నోటీస్లో కొన్ని క్లరికల్ తప్పిదాలు జరిగాయని స్పష్టం చేశారు. ఓయూ అధికారుల సర్క్యులర్ పై టీఎస్ఎస్పీడీసీఎల్ ఆపరేషన్స్ సూపరింటెండెంటింగ్ ఇంజినీర్, డివిజనల్ ఇంజినీర్లు విద్యుత్ కొరత అనేది వాస్తవం కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు వారు



OSMANIA UNIVERSITY
HYDERABAD - 500 007

Date 29.04.2024

SHOW CAUSE NOTICE

Sub: OSMANIA UNIVERSITY – Office of the Chief Warden (Hostels & Messes), Osmania University – Show Cause Notice – Issued.

Ref: Univ. Letter No. 226/Stats./Acad/2024, dated 18.03.2024

It has been observed that the circular issued by the Chief Warden today regarding purported water and electricity shortages in the university is deemed unwarranted and misleading. As such there is no such shortages exist within the university premises.

In light of this discrepancy, a show-cause notice is hereby served to the Chief Warden. The issuance of this notice is imperative to prompt an explanation for disseminating misleading information through the aforementioned circular, thereby causing unnecessary confusion among the university community.

The Chief Warden is directed to promptly provide a detailed clarification regarding the rationale behind the issuance of the circular. Failure to do so within the stipulated timeframe will result in further disciplinary action.

Immediate compliance with this directive is expected.

REGISTRAR

To
The person concerned

Copy to:
1. The Secretary to VC, O.U.
2. The P.A. to the Registrar / OSD to VC, O.U.

వేర్వేరుగా పత్రికా ప్రకటనలు విడుదల చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి సరిపోయే విద్యుత్ను సరఫరా చేస్తున్నామని, వేసవిలోనూ ఎలాంటి విద్యుత్ కొరత లేదని తెలిపారు.

### షోకాజ్ నోటీసులు జారీ చేసిన రిజిస్టార్

సెలవుల సర్క్యులర్ హాట్ టాపిక్ గా మారడంతో ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు స్పందించారు. జారీ చేసిన సెలవుల నోటీసు విషయంలో హాస్టల్స్ చీఫ్ వార్డెన్ కొర్రెముల శ్రీనివాస్ కు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ షో కాజ్ నోటీసు జారీ చేశారు. సెలవులు ప్రకటిస్తూ చీఫ్ వార్డెన్ జారీచేసిన సర్క్యులర్ లో నీటి, విద్యుత్ కొరత కారణంగా సెలవులు ప్రకటిస్తున్నట్టు రావడం ఉద్దేశపూర్వకంగా చేసింది కాదని, దీనిపై తక్షణమే వివరణ ఇవ్వాలని సూచించారు. నిర్ణీత గడువులోపు వివరణ ఇవ్వకపోతే తగిన చర్యలు తప్పవని తెలిపారు.



# మా నాన్నను మల్కాజిగిరి ఎంపీగా గెలిపించండి

## మల్కాజిగిరి బి.ఆర్.ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిపిండి కుమార్తె మౌనిక రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలిపే లక్ష్యంగా బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపిహెచ్బీ కాలనీలో మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె డాక్టర్ మౌనిక రెడ్డి తో కలిసి స్థానిక కార్పొరేటర్ శిరీష బాబురావు ప్రచారం నిర్వహించారు.కేపిహెచ్బి కాలనీలోని 2వ 3వ రోడ్లలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని,బిఆర్ఎస్ పార్టీ పట్ల మన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని,కాంగ్రెస్ వైఫల్యాలను, 420 హామీలతో ప్రజలను వంచించిన విషయాలను వారికి అర్థమయ్యేలా వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి లక్ష్మారెడ్డి గారిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు,డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద, డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణా శెట్టి సీనియర్ నాయకులు పవన్ కుమార్,సోషల్ మీడియా అధ్యక్షుడు కిరణ్ కుమార్, తిరుపతిరావు,జాన్ మోసెస్, నాగేశ్వర్ రావు,లక్ష్మి రాజ్యం, అనిత, లక్ష్మి,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):–చర్లపల్లి డివిజన్ శివసాయి నగర్ , లక్ష్మీ నర్సింహ కాలనీ లో బి.ఆర్.ఎస్అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ముమ్మర ప్రచారం నిర్వహించిన పెద్దలు స్థానిక ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గోళ్ళూరి అంజన్న పాల్గొన్న బి ఆర్ ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గతములో కెసిఆర్ చేసిన లబ్ధిదారులకు ఎన్నో ఆసరా పెన్షన్లు , అనేకమయిన అభివృద్ధి పనులు , మన అభ్యర్థి గెలుపుకు సోపానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు,సీనియర్ నాయకులు, విద్యార్థి నాయకులు,యువజన నాయకులు,మహిళ నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యం గా పని చేస్తున్న బాలాజీ నగర్ కార్పొరేటర్ శిరీష బాబురావు



కూకట్ పల్లి : ఏప్రిల్ 29(వాయిస్ టుడే) బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపిహెచ్బీ కాలనీలో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కుమార్తె మౌనిక తో కలిసి స్థానిక కార్పొరేటర్ శిరీష బాబురావు కేపిహెచ్బి కాలనీలోని 2వ మరియు 3వ రోడ్లలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గారు అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని.. బిఆర్ఎస్ పార్టీ పట్ల మన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని కాంగ్రెస్ వైఫల్యాలను, 420 హామీలతో ప్రజలను వంచించిన విషయాలను వారికి అర్థమయ్యేలా వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేసి లక్ష్మారెడ్డి ని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు గారు, డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనితా శ్రీపాద, డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణా శెట్టి , సీనియర్ నాయకులు పవంకుమార్, తిరుపతిరావు, జాన్ మోసెస్, నాగేశ్వర్ రావు, పాల్గొన్నారు.

# కాలనీల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు ఉంటాం...

## చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి : ఏప్రిల్ 29(వాయిస్ టుడే) పాపిరెడ్డి నగర్ లోని రోడ్ నెంబర్ 17 సెంటర్ రోడ్లో టూర్ కరెంటు స్తంభం గత కొద్ది నెలలుగా వైర్ల లోడ్ ఎక్కువగా ఉండడంతో స్తంభం ఒక పక్కకి ఒరిగి పోవడం తో స్థానికులు ప్రెసిడెంట్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ దృష్టికి తీసుకు రావడంతో ఈ విషయంపై ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కి మరియు కార్పొరేటర్ సత్యనారాయణ కి తెలియజేయడంతో వారు సంబంధిత అధికారులకు పై విషయమై చెప్పడముతో అధికారులు కొత్త ఎలక్ట్రికల్ స్తంభం బిగించడం జరిగింది. ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ ల ఆదేశాల మేరకు శ్రీధర్ రెడ్డి దగ్గర ఉండి పనులు పరిశీలించడం జరిగింది. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, వెంకటేష్ చారి, సునీల్, శ్రీకాంత్, లత, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న చున్నుపాషా

కూకట్ పల్లి : ఏప్రిల్ 29(వాయిస్ టుడే) రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కూకట్ పల్లి ఇన్చార్జి బండి రమేష్ సూచనలతో శనివారం నియోజకవర్గ పరిధిలోని మూసాపేట తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూము మనోజ్ కుమార్ మూసాపేట్ మాజీ అధ్యక్షులు ఎం డి చున్నుపాషా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నయీమ్, టి సచిన్, తదితరులతో పాటుగా కార్యకర్తలు పాల్గొన్నారు.



# అవనిగడ్డ,పిఠాపురం ప్రాంత హైదరాబాద్ వాసుల ఆత్మీయ కలయిక

కూకట్ పల్లి : ఏప్రిల్ 29(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యం లో ఆదివారం నిర్వహించిన అవనిగడ్డ,పిఠాపురం ప్రాంత హైదరాబాద్ వాసుల ఆత్మీయ కలయిక కార్యక్రమం రాంకీ విల్లా శాతవాహన నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందలాది అవనిగడ్డ పిఠాపురం ప్రాంత వాసులు జనసేన నాయకులు, వీర మహిళలు టిడిపి బి జె పి నాయకులు పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి, ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మండలి బుద్ధ ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ కుమార్ డా: మండలి బుద్ధ ప్రసాద్ టిడిపి, బీజెపీ బలపరచిన అవనిగడ్డ నియోజక వర్గ అసెంబ్లీ జనసేన అభ్యర్థి ని మరియు ఆయన కుమారుడు మండలి వెంకట రాము (రాజా) ని శాలువాతో సత్కరించారు . మండలి బుద్ధ ప్రసాద్ ని అత్యధిక మెజరిటీతో గెలుపు కోసం అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించండి

## – ఉప్పల్ ఇంఛార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డికే ఓటు వేయాలని ఉప్పల్ నియోజకవర్గం ఆ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సునీత మహేందర్‌రెడ్డి గెలుపుతోనే దేశానికి మలుపు సాధ్యమన్నారు. దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ నుంచి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు.సోమవారం ఉప్పల్‌లోని సాయిబాబా కాలనీలో సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం పరమేశ్వర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ సునీత మహేందర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బజార్ జగనాథ్ గౌడ్, తెల్కల మోహన్ రెడ్డి,ఈగ అంజన్న,తుమ్మల దేవి రెడ్డి లింగంపల్లి రామకృష్ణ,సుంకు శేఖర్ రెడ్డి,వర్కల మధన్ గౌడ్, గొరిగే నగేష్,గొరిగే మహేష్,రామ్ రెడ్డి, సిలివేరు ప్రేమ్,కుమార్, మహంకాళి రాజు,గొరిగే జాంగీర్,జనగాం రామకృష్ణ,వెంకటేష్ సెట్,అన్వార్ భాయ్,ఆల్వాల భాస్కర్, అలుగుల అనీల్ కుమార్ ఈగ రాజేష్,సింగారం శ్రీశైలం,గుమిడెల్లి కృష్ణ, ముదిగొండ రవి, భూత్కూర్ రాజు,పన్ బాలయ్య, సుబ్బా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, చిన్న,గూడూరు మధుసూదన్ రెడ్డి, నవీన్, నర్సింహా రెడ్డి,సాయి, మీనపల్లి కిషోర్, హరి యాదవ్, గుమిడెల్లి కిషోర్, రవి, గిరి, మంద సుమన్ రెడ్డి, మాశెట్టి రాఘవేంద్ర గుప్తా, ఆఫ్జాల్, సారంగా రాజు, ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, జిత్తు రెడ్డి, బాబు,కన్నమైన నరేష్ ,రేణుక ,కవిత ,పీరంభి ,అనిత ,రుతమ ,సుశీల , మమతా, సుష్మ, స్వరూప, సుష్మిత, నాని, పీరంబీ,తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం..

## వి.పూజిత జగదీశ్వర్ గౌడ్,హాఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్

శేరిలింగంపల్లి : ఏప్రిల్ 29(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గ హాఫీజ్ పెట్ డివిజన్ మైత్రి నగర్ నందు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,నాయకులు,కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలవాలని,శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కేపిహెచ్ బి డివిజన్ కాంగ్రెస్ నాయకులు

## బిఆర్ఎస్ నుంచి గంధం బాలకృష్ణతో పాటు 50మంది కాంగ్రెస్ లో చేరిక



కూకట్ పల్లి : ఏప్రిల్ 29(వాయిస్ టుడే) కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ 114 లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో టిపిసిసి సెక్రెటరీ, కెపిహెచ్బి డివిజన్(114) ఇంచార్జ్ గాలి బాలాజీ పర్యవేక్షణలో రమ్య గ్రౌండ్ వద్ద నుంచి ఎల్ఐజి మరియు ఎమ్ఐజి ప్లాట్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు భారీ స్థాయిలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఉత్సాహంతో గడపగడపకు తిరిగి మహిళలకు బొట్టు పెట్టి మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ఓటు వేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు జరిగాయి. యువ నాయకులు రాజేష్, సుబ్బు వారి మిత్ర బృందం సుమారు 50 మంది యువకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు ఆధ్వర్యంలో గంధం బాలకృష్ణ తన మిత్ర బృందంతో సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారంతా కాంగ్రెస్ కుటుంబ సభ్యులే అని బండి రమేష్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు A బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రజిత, వనజ, సంధ్య, గంధం మల్లీ, పిఆర్ నాయుడు, సోనీ, సరోజ, దుర్గా, 114 డివిజన్ కాంగ్రెస్ కమిటీ పాల్గొనడం జరిగింది.



## ఇంటింటా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఏప్రిల్ 29) : మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా సోమవారం జీడిమెట్ల 132 డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జీడిమెట్ల విలేజ్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి హస్తం గుర్తుకి ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.



## బిజెపికి మద్దతు ప్రకటించిన కుందారం గణేష్ చారి

**బీసీ కుల సంఘాల మద్దతు బిజెపికే**

**గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాలకు జేఏసీ ఇన్చార్జిలు**

సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని బీసీ లోని 17 కులాలకు ప్రధాని నరేంద్ర మోడీ వర్తింప చేశారని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికే మా మద్దతు ఉంటుందని తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి స్పష్టం చేశారు. ఈ పథకం కింద నైపుణ్య శిక్షణతో పాటు స్వయం ఉపాధికి కేంద్రం తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తుందని తెలిపారు. సోమవారం మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను బీసీ కుల సంఘాల ప్రతినిధులతో కుందారం గణేష్ చారి కలిసి మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో పరిపాలించిన గత పాలకులు విశ్వకర్మలను పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. విశ్వకర్మ జాతిని కీర్తిని కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించారని కొనియాడారు. అంతేకాకుండా విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలని అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. విశ్వకర్మ ఔనిత్యన్ని నిలబెట్టిన బీజేపీకి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. దీనిలో భాగంగా మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో జేఏసీ తరఫున ఇన్చార్జిలను నియమించినట్లు చెప్పారు. బీసీ కుల సంఘాలను అన్నిటిని కలుపుకొని ఈటెల రాజేందర్ ను గెలిపించుకొని విశ్వకర్మల అభివృద్ధికి పాటుపడిన ప్రధాని నరేంద్ర మోడీకి బహుమతిగా పంపుతామని తెలిపారు. కలిసిన వారిలో జేఏసీ ప్రతినిధులు శంకరా చారి, శ్రీనివాస్ చారి, బ్రహ్మాచారి, కృష్ణమాచారి, జగన్నాథం, రామలింగా చారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభవంతులకు సినీ రంగా పురస్కారాలు

**పురస్కారం అందుకున్న కామరాజు**

సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): వివిధ రంగాల్లో రాణిస్తున్న ప్రతిభావంతులైన వారికి సినీ రంగ పురస్కరాల కార్యక్రమం ఘనంగా జరిగింది.వంశీ తిరుమల బ్యాంకు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం రవీంద్ర భారతిలో ఉగాది కామధేను పురస్కారాల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ హీరో సుమన్ హాజరై శోభన్ బాబు ఉగాది కామదేను పురస్కారాన్ని అఖిల భారతీయ శోభన్ బాబు సేవాసమితి ప్రధాన కార్యదర్శి సాయి కామరాజుకు అందించి సత్కరించి అభినందించారు. అనంతరం కామరాజు మాట్లాడుతూ పురస్కారాలు మరింత బాధ్యతను పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వవిద్యాలయంలో చదువుకోవడం విద్యార్థుల శాపమా...?

**ABVP టీఎస్ స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్**



సికింద్రాబాద్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): విశ్వవిద్యాలయంలో చదువుకోవడం విద్యార్థులకు శాపమా, అధికారుల అనాలోచిత కారణాలు ధోరనా అన్నది ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు ఆలోచించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్ జీవన్ అన్నారు. సెలవులపై ఓయూ అధికారులు పునరాలోచించాలని, యూనివర్సిటీ అధికారుల అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నర్ధకమౌతోందనీ పదేళ్ల నిరీక్షణ, పోరాటాల అనంతరం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయడంతో విద్యార్థులు తమ ఆకాంక్షలు నెరవేర్చుకునేందుకు పరీక్షలకు సన్నద్ధమౌతున్న తరుణం లో యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల కడుపు పై కొట్టే ప్రయత్నం చేస్తున్నారనీ మే 20 నుండి టెట్, జూన్ 7 గ్రూప్ 1 ప్రిలిమ్స్,16 యూపీఎస్సీ ప్రిలిమ్స్,18 యు జి సి నెట్, లా పరీక్షలు ఉన్నతరుణంలో ఆకస్మాత్తుగా సెలువులు ప్రకటించడంతో, విద్యార్థులు ఇంటికి వెళ్లి చదువుకో లేని పరిస్థితి నెల కొంద నీ ఇటువంటి దుశ్చర్యలు నిర్ణయాలు మానుకోవాలని. హాస్టల్ల మూసివేతను ఓయూ అధికారులు పునరాలోచించాలని జీవన్ డిమాండ్ చేశారు.

# నివేదిత ఎన్నికల క్యాంపెయిన్‌కు పెద్ద ఎత్తున మద్దతు



కంటోన్మెంట్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం 5వ వార్డులో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారాని నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత ఎన్నికల క్యాంపెయిన్‌కు జనమంతా పెద్ద ఎత్తున మద్దతు పలికారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత పలు బస్తీలు, కాలనీల్లో పర్యటించారు. కాంగ్రెస్, బీజేపీ ఎన్ని డ్రామాలు అడినా గెలిచేది బీఆర్ఎస్సేనని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇంఛార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి స్పష్టం చేశారు. కంటోన్మెంట్ లో ప్రజా స్పందన చూస్తుంటే నివేదితకు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్న 5వ వార్డులోని ఇంటింటికీ తిరిగి ఓట్లను అభ్యర్థించారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. నేడు కాంగ్రెస్ పాలనలో పథకాలు బంద్ అవుతున్నాయని గుర్తుచేశారు. సాయన్న సేవలకు గుర్తుగా తనకు ఒక్క అవకాశమివ్వాలని కోరారు. ప్రజాసేవలో అనునిత్యం అందుబాటులో ఉంటానని, సాయన్న పేరు నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారు. ఈ ఉప ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించి కంటోన్మెట్ గడ్డ బీఆర్ఎస్ అడ్డా అని చాటిచెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అందరికీ విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచారంలో.స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు కిరణ్, సీనియర్ నాయకులు రావుల సతీశ్, యాదగిరి, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఒకటవ డివిజన్ మహిళా అధ్యక్షురాలిగా ఈ. పల్లవి

**మర్యాదపూర్వకంగా మేయర్ జక్కా వెంకట్ రెడ్డిని కలిసిన మహిళా సభ్యులు**

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 29 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో మొదటి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నూతన మహిళా కమిటీ అధ్యక్షురాలిగా ఈ.పల్లవి ని ఎన్నుకోవడం జరిగింది.అనంతరం కమిటీ సభ్యులు మేయర్ జక్క వెంకట్ రెడ్డిని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షురాలు వై.శిరీష, మల్లిక, ప్రధాన కార్యదర్శి వై.సరస్వతి, సహాయ కార్యదర్శులు బి.నర్సమ్మ, లత, కోశాధికారి పారిజాత, సలహాదారులు పుష్ప,వాణిశ్రీ, వీణ, పాల్గొన్నారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులకు మేయర్ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ మూభారక్, కేసీఆర్ కిట్, కంటి వెలుగు, వృద్ధాప్య, వితంతు పింఛన్ మొదలైన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అలాగే నేడు కాంగ్రెస్ పార్టీ 420 మోసపూరిత హామీలను ప్రజలకు వివరిస్తూ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు.




## పార్లమెంట్ ఎన్నికల వేల పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు

ఇబ్రహీంపట్నం: ఏప్రిల్29 (వాయిస్ టుడే) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని, ఖానాపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా, ఇబ్రహీంపట్నం ఎసిపి కెపివి రాజు నాయకత్వంలో, సీఐ సత్యనారాయణ సమక్షంలో ఫ్లాగ్ మార్చిని ఎస్సై మారయ్య, మైబెల్లి నిర్వహించారు. సురక్షితమైన, స్వేచ్ఛాయుత, శాంతియుత వాతావరణంలో, ప్రజలందరూ కలిసి ఎన్నికలను నిర్వహించేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణారెడ్డి, ఏఎస్ఐలు రత్నయ్య, జలేందర్, పోలీసు సిబ్బంది, సిఐఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీను ఓటు వేయాలి

**బోరబండ కార్పొరేటర్ బాబా ఫసి యుద్దీన్**

జూబ్లీహిల్స్ 29 ఏప్రిల్ (వాయిస్ టుడే) సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం భాగంగా సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ బోరబండ డివిజన్ సైట్ 3 వీకర్ సెక్షన్ లోని గడపగడప వెళ్లి ప్రచారం నిర్వహించిన బోరబండ కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్ మరియు ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్పోర్ట్స్ చైర్మన్ అసదుద్దీన్ వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో వినోద్ నరసింహ మహేష్. రాహుల్ .సరళ. కవిత కృష్ణవేణి పద్మ యాదయ్య శంకర్ ముదిరాజ్ అనిల్ తలారి. జీవన్ నాయక్ వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఓటర్ల అవగాహన సదస్సు

**ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి: ఆర్డీవో అనంతరెడ్డి**



ఇబ్రహీంపట్నం: ఏప్రిల్29 (వాయిస్ టుడే) భువనగరి పార్లమెంట్ నియోజకవర్గం, సెక్టార్ 13 ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా పోలింగ్ స్టేషన్151 నందు, స్వీప్ (Systematic voters Education and Electoral participation) కార్యక్రమాన్ని ఆర్డీవో అనందరెడ్డి, మునిసిపల్ కమీషనర్ రవీందర్ సాగర్ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతంలోని ఓటర్లు తమ ఓటుహక్కును దుర్వినియోగం చేయకుండా, విధిగా ఏలా సద్వినియోగం చేసుకోవాలి, ఓటు వెనక్క ప్రాధాన్యతను, ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో ఓటు పాత్ర, ఇతర ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం, ఓటుహక్కు కలిగిన ప్రతి పౌరుడు అలసత్వం వహించకుండా ఓటు హక్కును కాపాడుకొని ఉపయోగించుకోవాలని వీస్ (Voter Information slips distribution) ద్వారా తెలియపర్చారు. ఈ అవగాహన సదస్సులో SO% శ్రీమురాథోడ్, MRO B.సునిత, BLO% సూపర్ వైజర్ D.అశోక్, వెంకటయ్యలు పాల్గొని ఓటర్లకు అవగాహనను కల్గించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పడండి

**తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలి**

**మున్సిపల్ కమిషనర్ ఎన్ బాలకృష్ణ**



ఇబ్రహీంపట్నం: ఏప్రిల్29 (వాయిస్ టుడే) ఆదిబట్ల పురపాలక కార్యాలయము పరిధిలోని వార్డు 9లో మున్సిపల్ కమిషనర్ ఎన్.బాలకృష్ణ బూత్ లెవల్ అధికారుల (BLO)తో కలిసి రాబోవు పార్లమెంట్ ఎన్నికలకు సంబందించి, ఓటర్ స్లిప్స్ ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మే 13న జరిగబోయే పార్లమెంట్ ఎన్నికలలో, ప్రతిఒక్కరు తమయొక్క ఓటుహక్కుని తప్పనిసరిగా ఉపయోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తోడ్పడవలసిందిగా కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రములో మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ మేనేజర్ యస్.శ్రీనివాసులు, బూత్ లెవల్ అధికారులు పాల్గొనడం జరిగింది.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న చామల డింపుల్ రెడ్డీ

**ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**భువనగిరి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి సతీమణి**



ఇబ్రహీంపట్నం: ఏప్రిల్29 (వాయిస్ టుడే) ఇబ్రహింపట్నం మున్సిపాలిటీ, ఖానాపూర్ గ్రామంలో, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, దొంతరమౌని రాజు ఆధ్వర్యంలో, భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి సతీమణి చామల డింపుల్ రెడ్డీ ఇంటింటి ప్రచారంలో పాల్గోన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, గత బిఆర్ఎస్ ప్రభుత్వము తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారనీ, కేంద్ర ప్రభుత్వం అదాని, అంబానిలకు పంచిపెడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటిల స్కీం ప్రజలకు అమలు చేయడంలో ముందుంటుందని, చామల డింపుల్ రెడ్డీ అన్నారు. చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీ గెలిపించాలని, కాంగ్రెస్ ప్రభుత్వము అందరికీ అండగా ఉంటుందని, భువనగిరి పార్లమెంటును అభివృద్దిలో ముందు వరుసలో ఉంటుందని చామల డింపుల్ రెడ్డీ అన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా: కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేష్



కంటోన్మెంట్, ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) నేడు కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డ్ -3 లో మడ్ ఫోర్ట్ డబల్ బెడ్ రూమ్,ఖారా?న బస్తీ,అంబేద్కర్ నగర్ బస్తీ లలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ అనంతరం బస్తీ వాసులు పలు సమస్యలు వారి దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలనే కంటోన్మెంట్ అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు, బస్తీలలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు అని మండిపడ్డారు, నాకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి నియోజకవర్గాన్ని అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్థానని హామీ ఇచ్చారు , మే 13న జరిగే కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మరియు పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను మరియు మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మే 8న ఎములాడకు ప్రధాని మోదీ రాక

**- జిల్లా నేతలకు సమాచారం**

**మోదీ సభ విజయవంతంపై బీజేపీ ఫోకస్**

**సభను సక్సెస్ చేయాలని కార్యకర్తలకు బండి సంజయ్ పిలుపు**

**శక్తి కేంద్ర ఇంఛార్జీలతో సమావేశమైన సంజయ్**



కరీంనగర్ ఏప్రిల్ 29(వాయిస్ టుడే )పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వచ్చే నెల 8న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించే అవకాశముంది. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం నుండి రాష్ట్ర కార్యాలయానికి సమాచారం పంపింది. పార్టీ వర్గాల సమాచారం మేరకు% ఆరోజు ఉదయం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వేములవాడలో పర్యటిస్తారు. ప్రధాని రాక సమాచారాన్ని అందుకున్న జిల్లా నాయకత్వం సభాస్థలి, ఏర్పాట్లపై దృష్టి సారించింది.

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి వేములవాడ రానున్న నేపథ్యంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన ఎములాడ రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించేలా పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉదయం 10 గంటలకు రాజన్న దర్శనాంతరం ఎములాడలో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు హాజరై మోదీ ప్రసంగించేలా షెడ్యూల్ ను ఖరారు చేయనున్నారు. ప్రధాని పర్యటన పూర్తి షెడ్యూల్ రెండు, మూడు రోజుల్లో అధికారికంగా వెల్లడయ్యే అవకాశముంది. మరోవైపు ఈరోజు ఎంపీ కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ శక్తి కేంద్ర ఇంఛార్జీల సమావేశం జరిగింది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తోపాటు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ జి.మనోహర్ రెడ్డి, జిల్లా ఇంఛార్జీ మీసాల చంద్రయ్య, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రధాని మోదీ ఈనెల 8న కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో వేములవాడలో బహిరంగ సభను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని, సభను దిగ్విజయవంతం చేసేలా ప్రతి ఒక్క కార్యకర్త క్రుషి చేయాలని కోరారు. అందులో భాగంగా ప్రధాని ఎన్నికల ప్రచార బహిరంగ సభాస్థలిని ఎంపిక చేసేందుకు రేపు మధ్యాహ్నం వేములవాడ వెళ్లనున్నారు. సభాస్థలి ఎంపిక అనంతరం జిల్లా, నియోజకవర్గ ముఖ్య నేతలతో సమావేశమై మోదీ సభ ఏర్పాట్లపై చర్చించనున్నారు.

**బీజేపీలో కొనసాగుతున్న చేరికలు**

భారతీయ జనతా పార్టీలో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సిరిసిల్ల అసెంబ్లీ నుండి ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున పోటీ చేసిన పత్తిపాక సురేష్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వీరందరికీ బండి సంజయ్ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో సిరిసిల్ల నియోజకవర్గానికి చెందిన పిస్క వెంకటేశ్, బుదారం సదానంద్, బీమని నగేశ్, కొంపల్లి మురళి, గుడ్ల సురేష్ కుమార్, శ్రీధర్, దాసరి వెంకటేశ్, ఆడెపు లక్ష్మణ్, సత్యవికాస్, బలుసాని అనిల్, తుపాకుల రమేశ్, శివపురం శ్రీనివాస్, బోగ కనకయ్య, శ్రీరాం విష్ణు, బూర పవన్, పల్లె ప్రశాంత్ తదితరులు బీజేపీలో చేరారు. అట్లాగే కరీంనగర్ లోని లక్ష్మీ నగర్ 31వ డివిజన్ కు చెందిన మాజీ కాంగ్రెస్ నేత వి.కిశోర్ గౌడ్ ఆధ్వర్యంలో పలువురు ఈరోజు బండి సంజయ్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. వీరిలో వి.నర్సింహరాజు, బి.నవీన్, కె.నాగరాజు, జి.సాయికిరణ్, జి.మణిదీప్, జి.సాయి క్రిష్ణ, జి.సాయి కుమార్, జి.శివ, పి.అంజి, పి.శ్రీనివాస్, ఎండీ.హస్సన్ అన్సార్, టి.నిరంజన్, ఏ.అరుణ్, మీనార్ ఖాన్, వి.రాకేశ్ తదితరులు బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు. ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుల్ను నారాయణసహా పలువురు నాయకులు సైతం ఎంపీ కార్యాలయానికి వచ్చి బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు.



## బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం

భీమదేవరపల్లి వాయిస్ టుడే ఏప్రిల్ 29: హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాతూరు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది కెసిఆర్ చేసిన సేవలను చెప్పుకుంటూ ఇంటింటి ప్రచారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాడ వాడ తిరుగుతూ కెసిఆర్ బలపరిచిన ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని కారు గుర్తుకు ఓటేయాలని గ్రామంలోని ఓటర్లకు చెప్పడం జరిగింది ఎంపీగా వినోద్ కుమార్ గేలిస్తే మన కరీంనగర్ కి ఎన్నో అభివృద్ధి పథకాలు తీసుకొస్తారని పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో మజ్జిగ సంపతు కొదురుపాక సురేష్ ఎస్ డి పజిల్ పాషా శివశంకర్ పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేసిన బిజెపి నాయకులు

రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బండి సంజయ్ కుమార్ కు ఓటు వేయాలని అభ్యర్థించిన బిజెపి నాయకులు. సందర్భంగా వారు నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించారు. కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ కుమార్ ను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధులు దేవస్థానం కృష్ణ, ప్రసాద్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ యాదవ్,ముస్తఫా నగర్ బూత్ అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్, సీనియర్ నాయకులు శివంది,నారాయణ, వంశీ,కంటే అనూక్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రాముని మీద రాజకీయం చేస్తే ఓట్లు రావు

**- మానకొండూర్ ఏం ఎల్ ఏ**



జమ్మికుంట ఏప్రిల్ 29(వాయిస్ టుడే): నమ్మకం లేకనే దేవుళ్లను వాడుకుంటున్నారని బీజేపీ పార్టీని ఉద్దేశిస్తూ డీసీసీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆ పార్టీపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం జరగనున్న జన జాతర సభ ప్రాంగణాన్ని, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి గా ఉన్న హయాంలో రూ.20 వేల కోట్ల రూపాయలను కొట్టేసాడని, తాళిబొట్టు అమ్ముకున్న అనే వ్యక్తి కి ఆలి విలువ ఏం తెలుస్తుందని బీజేపీ నేతలను ఉద్దేశిస్తూ ఘాటుగా విమర్శలు చేశారు. సీబీఐ, ఈడి, ఇటీ దర్యాప్తు సంస్థలను దగ్గర పెట్టుకుని ఇతర పార్టీల నాయకులను బెదిరింపులకు పాల్పడుతూ ఆటాడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్ట్రో బాండ్లను విడుదల చేయటం లేదని, అర్హులు కానీ వ్యక్తులు కూడా ఎన్నికల బాండులను కొన్నారని, దేశంలో దాదాపు 20 కంపెనీలు ఉన్నాయని, బీజేపీ అవినీతికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. నరేంద్ర మోడీ మాట్లాడే తీరును చూస్తుంటే దయ్యాలు వేదాలు వర్ధించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కి చదువు లేదని, పొద్దున లేస్తే దేవుడి పేరు తప్ప ఏమీ చేయడని పేర్కొన్నారు. గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఒక నియంతను బొంద పెట్టారని, రానున్న ఎన్నికలలో కేంద్రంలో కూడా ఇలాగే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు స్థానికుడని, అసెంబ్లీ స్థానాల పునర్విభజన కంటే ముందు 2004 లో చొప్పదండి నియోజకవర్గం నుండి కేసీఆర్ ఇచ్చిన బీఫామ్ పోటీలో నిలిచారని, అదే విధంగా 2009 లో కరీంనగర్ నుండి పోటీ చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ వలసవాది అని, హనుమకొండ నుండి వలస వచ్చాడని, కరీంనగర్ లో పుట్టి పెరిగిన వ్యక్తి వెలిచాల రాజేందర్ రావు అని వివరించారు. విలేకరుల సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు సాయిని రవి, నాయకులు మొలుగూరి సదయ్య, దేశిని కోటి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక తదితరులు ఉన్నారు.

## బండికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన బిజెపి శ్రేణులు

**కమలంపువ్వు గుర్తుకు ఓటేసి బండి సంజయ్‌ని గెలిపించాలని విజ్ఞప్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బండలింగంపల్లి, కోరుట్లపేట,సింగారం, గ్రామాలలో కార్యకర్తలతో కలిసి బండి సంజయ్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్దాల గ్యారెంటీలు ఇస్తూ తెలంగాణ ప్రజలను మోసగించ్చిందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇక బిఆర్ఎస్ పార్టీ కథ ముగిసిందని అన్నారు. గ్రామాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ వైపు ఉన్నారని,ప్రజల నుండి అద్భుతంగా స్పందన వస్తుందన్నారు.మరోసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రిగా చూడాలని గ్రామాలలో ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బండి సంజయ్ కుమార్ కు మద్దతు తెలిపి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ రాజి రెడ్డి, మద్దుల బుగ్గారెడ్డి, కమ్మరి ఆంజనేయులు,బాల గౌడ్, కిరణ్ నాయక్, చందుపట్ల లక్ష్మారెడ్డి, గణేష్,శ్రీశైలం, బంధారపు లక్ష్మారెడ్డి,నేవూరి దేవేందర్ రెడ్డి,సంజీవరెడ్డి, కృష్ణ హరి, బొమ్మడి స్వామి, వంగల రాజు, సత్యం రెడ్డి, బాపురెడ్డి, బోడావత్ రవి, ధరావత్ రవి, సాగర్, శ్రీకాంత్, ప్రకాష్,వేణు, దయాకర్,హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు వివిధ మోర్చా ల అధ్యక్షులు పాల్గొన్నారు.



## నూతన సమన్వయ కమిటీ ఏర్పాటు

**మైనార్టీ నూతన అధ్యక్షుడిగా షేక్ జిలాని పాషా**

వాయిస్ టుడే న్యూస్, ఏప్రిల్ 29 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ ఆధ్యక్షతన కార్పొరేటర్ కొల్తూరి మహేష్, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, జావీద్ ఖాన్ ఆధ్వర్యంలో నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో మైనార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాలొన్ని సమగ్రంగా చర్చించి నగర మైనార్టీ నూతన అధ్యక్షుడిగా షేక్ జీలానీ పాషా ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. మైనారిటీ ప్రధాన కమిటీ..ప్రధాన కార్యదర్శి మహమ్మద్ జాకీర్, షేక్ సుభాన్ వర్కింగ్ ప్రెసిడెంట్, మొహమ్మద్ అజీమ్ ఉద్దీన్ వైస్ ప్రెసిడెంట్,మొహమ్మద్ ఖైజర్ వైస్ ప్రెసిడెంట్, షేక్ ఇబ్రహీం వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ ఉమర్ అలీషా సంయుక్త కార్యదర్శి, మొహమ్మద్ అక్రమ్ ఉద్దీన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మొహమ్మద్ నయీం కోశాధికారి, మైనారిటీ యువజన కమిటీ..మహ్మద్ వసీం అధ్యక్షుడు, మొహమ్మద్ నయీం ప్రధాన కార్యదర్శి,మొహమ్మద్ నజీర్ వర్కింగ్ ప్రెసిడెంట్,షేక్ జమాల్ వైస్ ప్రెసిడెంట్,షేక్ మునవ్వర్ వైస్ ప్రెసిడెంట్,మహమ్మద్ వజాహత్ వైస్ ప్రెసిడెంట్, సయ్యద్ షఫీ సంయుక్త కార్యదర్శి,షేక్ మునీర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ,మొహమ్మద్ మన్సూర్ కోశాధికారి, ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.....మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం అభ్యున్నతికి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని అందులో భాగంగా పేద, మధ్యతరగతికుటుంబాలకు షాదీ ముబారక్,ఇమామ్ మౌజన్ లకు గౌరవ వేతనం, మైనారిటీ గురుకుల పాఠశాలలు, సబ్సిడీ లోన్స్, ముఖ్యంగా దేశంలో ఎక్కడ లేని విధంగా పేద ముస్లింలకు రంజాన్ తోఫా ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మొదటి రంజాన్ లోనే తోఫా ఇవ్వడం ఆపివేసి ముస్లింలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే గౌరవం ఏంటో చెప్పకనే చెప్పినట్టుందని కావున ముస్లింల సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్గిరి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు మనోరంజన్ రెడ్డి, ముస్లిం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరుగ్యారంటీల అమల్లో కాంగ్రెస్ విఫలం

**- నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లహరి శంకర్**

కరీంనగర్ ఏప్రిల్ 29(వాయిస్ టుడే )అభివృద్ధికి నిధులు తేలేని అసమర్ధ ఎంపీ బండి సంజయ్ అని విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపిలకు కర్రు కాల్చి వాత పెట్టేందుకు కరీంనగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కరీంనగర్లో బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కు మద్దతుగా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ డివిజన్ ల్లో ప్రచారాన్నిహోరెత్తిస్తున్నారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ బిజెపిల వైఫల్యాన్ని ఎండగడుతూ వినోద్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. నగరంలోని 37 వ డివిజన్ 55 వ డివిజన్ లో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మరోసారి అభివృద్ధికి పట్టం కట్టాలని బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కే ఓటు వేసి బారి మెజార్టీ తో గెలిపించాలని కోరారు. వినోద్ కుమార్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమని కరీంనగర్ కు స్మార్ట్ సిటీ జాతీయ రహదారులు రైల్వే లైన్లు తెచ్చిన ఘనత వినోద్ కుమార్ దన్నారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ అధ్యక్షులు అరె రవి గౌడ్ 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలను గెలిపించుకోవాలి

**- కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ ఆకారపు భాస్కర్ రెడ్డి**

కరీంనగర్ ఏప్రిల్ 29(వాయిస్ టుడే )పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావును గెలిపించుకోవాలని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు మాజీ కార్పొరేటర్ ఆకారపు భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ లోని 1,17,18,19,20,21,59, డివిజన్లకు కార్పొరేటర్ లుగా పోటీ చేసిన వారితోపాటు డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతోసోమవారం సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆకారపు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విభేదాలు పక్కన పెట్ట పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతీ ఒక్కరు పని చేయాలని కోరారు. ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఆయా డివిజన్ లలో ఇంటింటికీ తిరగాలన్నారు. కరపత్రాలు పంచుతూ ప్రచారం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని సూచించారు. చేతు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించాలని అన్నారు.



# బండికి "బీసీల అండ"

### కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో రెండు లక్షల మెజార్టీ సాధిస్తాం

### BJP OBC మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్

జమ్మికుంట ఏప్రిల్ 29(వాయిస్ టుడే): ఇప్పుడు జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంట్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు అగ్రవర్ణాలకు సీట్లు కేటాయించినప్పటికీ, కేవలం బిజెపి పార్టీ మాత్రమే బడుగు బలహీనవర్గాల బిడ్డ శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి టికెట్ కేటాయించడంతో బీసీ, ఎస్టీ,ఎస్సీ సామాజిక వర్గాలు బండి సంజయ్ కుమార్ కు మద్దతు తెలుపుతున్నారని, ఈసారి హుజరాబాద్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ కూడా ఇస్తామని ప్రజలు బిజెపి కార్యకర్తలకు నిరాజనం పలుకుతున్నారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని మోత్కగూడెం గ్రామంలో ఒబిసి కరీంనగర్ జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ ఇంటింటికి తిరుగుతూ ప్రచార చేస్తూ, కేంద్ర ప్రభుత్వ పథకాలు, బండి సంజయ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరిస్తూ కేంద్రంలో నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం బీసీ ఎంపీలకు 27 మందికి మంత్రి పదవి ఇచ్చి, బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, పేద ప్రజల కోసం ఉచితపరేషన్ అందిస్తూ ఇంకా అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పోలింగ్ బూత్ అధ్యక్షుడు ఆకుల కిషన్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఉడుగుల రవికుమార్, సంపత్,పల్లెపు రవి, తాటి కంటి మల్లయ్య, ఎగ్గని చందు, ములుగురి అఖిల్, హరి ప్రసాద్, అరుణ్, విష్ణు కమల్, సిద్దు, దాసరపు అన్వేష్, పాతకాల విష్ణు, గుల్లి చరణ్, ఇల్లందుల శ్రీనాథ్, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## పరిపాలన ఎవరిదైనా పరిశుభ్రత అందరిది



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ఏప్రిల్ 29) నవాబు పెట్ మండల కేంద్రంలో ప్రతిరోజు వాడు కుట్టినటువంటి మంచి నీరు కాస్త మునిగి నీరుగా మారి పైనుండి పెట్రోల్ బంక్ మహబూబ్ నగర్ వెల్లి దారికి వస్తుండ భారత్ పెట్రోల్ బాంక్ సమీపంలో పెద్ద వాగు ఉంది కానీ ఆ డ్రైనేజీ మోరి ఆడికే ఆగిపోవడంతో పైనుండి వచ్చిన మురికి నీరు ఒక చోట జమ కావడంతో అక్కడ దుస్థితి దారుణంగా మారింది, గ్రామ సర్పంచి పద అయిపోవడంతో గ్రామం ఇప్పుడు మండల అధికారుల చేతుల తో ఉండగా గ్రామస్తులు ఎవరు పట్టించుకోవడం వలన అక్కడ పైనుండి వచ్చిన నీళ్లను ఒకే చోట జమ కావడం బీటి రోడ్డు పై నుండి వాటర్ రోడ్డు వెళుతున్న దుస్థితి కనిపిస్తుంది అటు ఇటు తిరుగుతున్న వాహనాలకు ఇబ్బందిగా మారింది కాబట్టి పై అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్ ఉగ్రవాం వ్యక్తం చేస్తున్నారు.

# ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి పొన్నం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని
అధిక మెజార్టీతో గెలిపించండి.

అధిక సంఖ్యలో పాల్గొన్న నాయకులు,
కార్యకర్తలు, ప్రజలు

- ముస్తాబాద్ మండలంలో కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి,కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ఇతర ముఖ్య నేతలు..

-ముస్తాబాద్ రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్.

-కార్నర్ మీటింగ్ లో భారీగా పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు..

-అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన పలు పార్టీల నేతలు..



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 29: రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చేతిగుర్తు కి ఓటువేసి వెలిచాల రాజేందర్ రావు ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ 2004-14 మధ్య వైఎస్ఆర్ హయంలో ప్రతి ఒక్క హామీ అమలు చేశామన్నారు. ఉచిత విద్యుత్,ఉపాధి హామీ, ఆరోగ్య శ్రీ ,ఫీజు రీయింబర్స్మెంట్ ఇట్లా ఎన్నో పథకాలు అమలు చేశామని, రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ ఉద్యోగాల కల్పన , తెలంగాణ అభివృద్ధి కాకుండా వ్యక్తిగత అభివృద్ధి కి బిఆర్ఎస్ ఉపయోగించుకుందన్నారు. కేటీఆర్ 2009 నుండి ఇక్కడ ఎమ్మెల్యే గా ఉన్నారు.ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు.15 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉండి కనీస అవసరాలు ఎందుకు తీర్చలేదు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన హమి మేరకు 48 గంటల్లోనే అమలు చేశాం.నా తెలంగాణ అక్కా , చెళ్ళలకు ,

మహిళలకు ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని,1200 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ నీ..500 కి గ్యాస్ అందిస్తున్నామని,గృహ జ్యోతి కింద జీరో బిల్లు ఇచ్చి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం, గతంలో 600 పైగా బిల్లు వచ్చేది ఇప్పుడు ఉచితంగా ప్రతి ఇంట్లో వినియోగించుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్ల నుండి రేషన్ కార్డులు ఇవ్వలేదు.. మేము రేషన్ కార్డులు ఇస్తాం..మహాలక్ష్మి ద్వారా మహిళలకు 2500 ఆర్థిక సహాయం చేస్తాం. మహిళలకు 4000 పెన్షన్ ఇస్తాం.ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని,బిఆర్ఎస్ ,బీజేపీ వాళ్లు వస్తె మీ హామీలు ఏమయ్యాయి అని నిలదీయండి.బీజేపీ 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. 15 లక్షల ప్రతి ఒకరి ఖాతాలో వేస్తామన్నారు.రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు..ఒక్కటైనా చేశారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ,రాజీవ్ గాంధీ లు దేశం కోసం ప్రాణాలు అర్పించారు .వారి నాయకత్వంలో సోనియా గాంధీ మల్లికార్జున ఖర్గే ఉన్నారు..మాకు తోడుగా ఎంపి నీ గెలిపించండి..మరింత అభివృద్ధి సాధించవచ్చు..

నేను హుస్నాబాద్ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్ వేములవాడ ఎమ్మెల్యే గా గెలిచాం..వెలిచాల రాజేందర్ రావు ని ఎంపిగా గెలిపించండి .బీజేపీ ఆఫీస్ నుండి ఫోన్లు వస్తె బండి సంజయ్ కి ఓటు ఎందుకు వేయాలని ప్రజలు నిలదీస్తున్నారు.గుళ్ళో ఉండాల్సిన దేవుడిని.. గుండెల్లో ఉండాల్సిన భక్తుని.. తపాలల్లో...దేవుడి ఫోటో పెట్టుకొని వస్తున్నారు.. దేవుడి ఫోటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు.రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకురావాలి..రాజేందర్ రావు ని గెలిపించండి.కాంగ్రెస్ పార్టీ దేశంలో గెలవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు .

30 సంవత్సరాల తరువాత బీజేపీ కి మెజారిటీ ఇచ్చింది.. మరి హిందువులకు ఏం చేశారు.ఇప్పుడు 400 సీట్లు అడుగుతున్నారు.. రిజర్వేషన్లు తొలగించి అదానీ అంబానీ ల పాలన తేవడానికి,దేశానికి నరేంద్ర మోడీ ఏం చేశారో చెప్పాలి..ముస్తాబాద్ బిఆర్ఎస్ నాయకులను అడుగుతున్న దెబ్బలు తిన్నది మిరు జైల్లోకి వెళ్ళింది మీరు...కానీ 10 మంది మాత్రమే కోటీశ్వరులు అయ్యారు.బిఆర్ఎస్ ,బీజేపీ లకు ఓటు అడిగే హక్కు లేదు.. గ్రామాల్లో వారిని నిలదీయండి. ఓటు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంది .ఎవరి బూత్ లలో వారు మెజారిటీ తెచ్చుకోవాలి..మే 13 వరకు ప్రజల్లో ఉండి కష్టపడాలి.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ముస్తాబాద్ నుండి అత్యధిక మెజారిటీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకుల అరెస్ట్

వరంగల్ ఏప్రిల్ 29 (వాయిస్ టుడే) వరంగల్ నగరంలోని నాయుడు పెట్రోల్ బంక్ జంక్షన్ వద్ద విధి నిర్వహణ లో భాగంగా వాహనలు తనిఖీ చేస్తున్న సమయం లో గంజాయి కలిగి ఉన్న ఇద్దరు యువకులు పారిపోతుండగా మిల్స్ కాలనీ పోలీసులు పట్టుకొని అరెస్టు చేసిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం రంగసాయిపేటకు మార్కండేయ నగర్ మంగళమ్మకుంట ప్రాంతానికి చెందిన సంపంగి రాకేష్, ఊబిది వంశీకృష్ణ అనే ఇద్దరు యువకులు రెండు సంచులలో 5కిలోల 700 గ్రాముల గంజాయి కలిగి ఉండడంతో వారిని పట్టుకుని అరెస్టు చేశారు. పట్టుకున్న గంజాయి విలువ 1,42,000 ఉంటుందని ఇన్స్పెక్టర్ తెలిపారు ఈ గంజాయిని భద్రాచలంలో తక్కువ రేటుకు కొనుకొచ్చి ఇక్కడ అవసరం ఉన్నవారికి ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్లు నిందితులు తెలిపినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. నిందితులు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ వివరించారు ఈ కార్యక్రమం లో ఎస్ ఐ లు మునీర్ అలీ, గోవర్ధన్, మహమూద్, కానిస్టేబుల్ లు ప్రవీణ్ కుమార్, సాంబయ్య, తయాబ్ అలీ నరేందర్ పాల్గొన్నారు.

# దేశ సమగ్రతను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే

**నాతోపాటు మహేందర్**
**అన్నను మోసం చేసిన ఘనుడు కేసీఆర్**

**కారును గ్యారేజ్ కి పంపించినట్టే..**
**రేపు పువ్వుని పాతాళంలో పడేయండి..**

**కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల**

**సిరిసిల్ల నియోజకవర్గంలో**
**విస్తృతంగా ఎన్నికల ప్రచారం**

**రోడ్ షోలు.. కార్నర్ మీటింగ్లో భారీ స్పందన**



రాజన్న సిరిసిల్ల జిల్లా వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 29: దేశంలో బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని, అలాంటి బిజెపి నుండి ప్రజలను, దేశ సమగ్రతను కాపాడేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సిరిసిల్ల నియోజకవర్గంలోని గంభీరావుపేట్, ముస్తాబాద్, తంగళ్ళపల్లి మండల కేంద్రాల్లో రాజేందర్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తాను కేకే మహేందర్ రెడ్డి కలిసి నాలుగేళ్ల పాటు టిఆర్ఎస్ లో కొనసాగామని, ఆ సమయంలో ఖర్చుల నిమిత్తం తమ వద్ద నుండే కెసిఆర్ కుటుంబం డబ్బులు అడిగేదని తెలిపారు. అలాంటిది ఇప్పుడు లక్షల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. తనలాగే కేకే నయవంచనకు గురిచేసి మోసం చేసిందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తవగానే తెలంగాణ ప్రభుత్వం నుండి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రెండు లక్షల రుణమాఫీ, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు 2500 రూపాయలు, నిరుద్యోగ భృతి కింద నిరుద్యోగులకు 2500 రూపాయలు ఇచ్చి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో రాగానే 18% గా ఉన్న జీఎస్టీ ని 12 శాతానికి కుడించి నిత్యవసరాలు ధరలు సామాన్యులకు అందుబాటులో తెస్తామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కాలేశ్వరం సబ్ కాంట్రాక్ట్ అక్రమ నిధులతో హెూటల్ ప్రతి మాలో రెడ్ హ్యాండెడ్ గా బుక్ అయ్యారని, ఆ డబ్బుతో కరీంనగర్ ప్రజలను మోసం చేసి కోట్లు దండుకోవాలని చూశారని విమర్శించారు. ఇక బండి సంజయ్ విషయానికి వస్తే చదువు సంధ్యాలేని దద్దమ్మని ఎద్దేవా చేశారు. 20 కోట్ల ఎంపీ లాడ్స్ నిధులను మురగపెట్టిన సన్నాసి బండి సంజయ్ అని, ప్రసాద్ పథకం ద్వారా గుడుల అభివృద్ధికి నిధులు తెచ్చే అవకాశం ఉన్న భక్తుడినని చెప్పుకునే బండి సంజయ్ నియోజకవర్గంలోని ఏ ఒక్క ఆలయానికి ఒక రూపాయి కూడా ఎందుకు తెలియదని ప్రశ్నించారు. స్థానికంగా అధికారంలో లేని ప్రాంతాల్లో ముఖ్యంగా భద్రాచలం, రామప్ప, జోగులాంబ ఆలయాలకు ఒక్కో ఆలయానికి 100 కోట్ల నిధులు కేటాయించిన బిజెపి, స్థానిక ఎంపీగా ఉన్న బండి సంజయ్ కు ఎందుకు కేటాయించలేదు గ్రహించాలని సూచించారు. ఇలా అక్రమాలకు పాల్పడిన వారిని తిరిగి గెలిపించుకుంటే జనాల రక్తాన్ని పీల్చి పిప్పిని చేస్తారని, చిన్న రిమార్కు కూడా లేని తనకు ఒక అవకాశం ఇస్తే కరీంనగర్ ను కోహినూర్ల మారుస్తానని హామీ ఇచ్చారు. తన తండ్రి ఆశయ సాధన మేరకు ఎంపీగా బయలుదేరుతున్న తాను చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు ప్రజాసేవ ధ్యేయంగా ముందుకు సాగుతానని, నియోజకవర్గ ప్రజలను తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గంభీరావుపేట, ముస్తాబాద్ మండలాల నుండి బిఆర్ఎస్ కు చెందిన ప్రజాప్రతినిధులు పలు కుటుంబాలు మంత్రి పొన్నం, ఎంపీ అభ్యర్థి రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థపుచ్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఇతర ముఖ్య నేతలు,కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉర్సు గుట్ట వద్ద భూ కబ్జాదారుల దౌర్జన్యం

**ఇల్లు నిర్మాణం చేస్తున్న యజమానుల, మేస్త్రి పై దాడి**

**దాడికి పాల్పడ్డ వారి వెనుక ఓ మాజీ కార్పొరేటర్ హస్తం?**

**మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో యజమాని లక్కం సురేష్ ఫిర్యాదు**

వరంగల్ ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) తన సొంత ఇంటి స్థలంలో ఇంటి నిర్మాణం జరుపుతున్న ఇంటి యజమానితోపాటు సూపర్వైజర్ పై దాడి చేయడమే కాకుండా ఇంటి నిర్మాణానికి సంబంధించిన సెంట్రింగ్ కర్రను ధ్వంసం చేసి భయభ్రాంతులకు గురిచేసిన భూ కబ్జాదారుల సంఘటన వరంగల్ అండర్ రైల్వే గేట్ లోని ఉరుసుగుట్ట ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ విషయమై బాధితులు వరంగల్ ఎసిపి నందిరాం నాయక్ తో పాటు మిల్స్ కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు బాధితులు లక్కం సురేష్ రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట సర్వేనెంబర్ 484 ఎఫ్ లో గల 466 గజాల స్థలాన్ని గన్ను సురేష్ వద్ద లక్కం సురేష్ 2019లో ఇంటి నెంబర్తో కొన్నాడు(16-1-1048/5/1) . ఇందులో 233 గజాలలో ఇంతకుముందే మున్సిపల్ కార్పొరేషన్ అనుమతితో ఇల్లు నిర్మాణం జరిగింది. మిగతా 233 గజాలలో గత రెండు నెలలుగా నిర్మాణం జరుగుతుంది. అయితే సోమవారం ఇంటి నిర్మాణంలో భాగంగా స్లాబ్ వేయడానికి సెంట్రింగ్ కొడుతుండగా మినుముల భాస్కర్, చిట్టి బాబు తో పాటు మరికొందరు వచ్చి ఇంటి నిర్మాణం ఆపాలని దౌర్జన్యం చేసి సెంట్రింగ్ కర్రలను ధ్వంసం చేసి కరెంటు మీటర్ తో పాటు సీసీ కెమెరాలను కూడా పగలగొట్టి భయభ్రాంతులకు గురి చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయమై వరంగల్ ఏ సి పి నందిరాం నాయక్ తో పాటు మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు బాధితులు వివరించారు. అంతేకాకుండా ఈ దౌర్జన్యం దాడి వెనకాల అండర్ రైల్వే గేట్ ప్రాంతానికి చెందిన ఓ మాజీ కార్పొరేటర్ హస్తం ఉన్నట్లు బాధితులు వివరించారు. తమపై దాడి చేసి గాయపరిచి తమను ఇబ్బందులు గురిచేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# జిల్లాలో పార్లమెంటు ఎన్నికలకు సర్వం సిద్ధం

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్: సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లు, ఓటర్ల సౌకర్యాలపై విలేకరుల సమావేశం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈరోజు పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ ఉపసంహరణ చివరి తేదీ, అనంతరం ఎన్నికల సంఘం ప్రకటించిన అభ్యర్థులు ఖమ్మం పార్లమెంటు పరిధిలో 35 మంది అభ్యర్థులు, మెహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 23 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు అని ఆమె తెలిపారు. జిల్లాలో 25-04-2024 వరకు మొత్తం ఓటర్లు 988238 కి గాను పురుషులు 4,79,626, మహిళా ఓటర్ లు 5,08550, ట్రాన్స్ జెండర్లు 62 మంది, ఎన్నారై ఓటర్లు 54 మంది మరియు సర్వీస్ ఓటర్లు 748 మంది ఉన్నారని ఆమె తెలిపారు.జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వివి ప్యాడ్లు మొత్తం 1105 పోలింగ్ కేంద్రాలకు గాను ఇప్పటివరకు 1385 బ్యాలెట్ యూనిట్లను,1385 కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాడ్లు1551 కేటాయించడం జరిగిందని, ఇంకను 1931 యూనిట్ల కొరకు ఎన్నికల సంఘం కు అభ్యర్థులను పంపించినట్లు తెలిపారు. ఈవీఎం యూనిట్లు కేటాయించిన వెంటనే రాన్ డమైజేషన్ పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో మే 4 నుండి 6 వ తేదీ వరకు హెూమ్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేస్తామని, జిల్లాలో85




సంవత్సరాలు పైబడిన వారు 362 మంది, దివ్యాంగ ఓటర్లు 388 మంది మరియు ఏ వి ఈ ఎస్ ఓటర్లు115 మంది ఉన్నారని దీనికిగాను 50 రూట్లల్లో 41 బృందాల ద్వారా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 25-04-2024 వరకు అసంబ్లీ ఎన్నికల తర్వాత మొత్తం 78890 ఎపిక్ కార్డ్స్ కొరకు దరఖాస్తులు అందాయని, దానిలో 77001 పంపిణీ చేశామని ఇంకా 1889 ఎ పిక్ కార్డులు రావలసి ఉన్నదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో మోడల్ పోలింగ్ కేంద్రాలను మహిళ, దివ్యాంగుల మరియు యువత పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో ఇంకేందిరాల వద్ద 100% సీసీ కెమెరాలు మరియు వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా ఎన్నికల సరళని పరిశీలన చేయటానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు. జిల్లాలో సమస్య ఆత్మక పోలింగ్ స్టేషన్లను మొత్తం 169 ప్రదేశాలలో 207 పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, సీసీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ మరియు పటిష్టమైన బందోబస్తు ద్వారా నిరంతర పర్యవేక్షణ జరుగుతుందనికలెక్టర్ తెలిపారు. జిల్లాలోఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు మరియు రిసెప్షన్ సెంటర్లు ఏర్పాటు చేశామని మే 12వ తేదీ న అన్ని పోలింగ్ కేంద్రాలకు డిస్ట్రిబ్యూషన్ చేస్తామని ఆమె తెలిపారు.

జిల్లాలో ఎన్నికల సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ ఐదు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్స్ ఏర్పాటు చేశామని మే 4వ తేదీ నుండి 6 తేదీ వరకు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషన్స్ 1163 గాను ఏ పి ఓ లు 1163, ఓ పి ఓ లు 2326, మైక్రో అబ్జర్వర్ లు 240 మంది, పోలీస్ సిబ్బంది 2250 మరియు అదనపు సిబ్బంది 1037 మంది ఎన్నికల విధులకు కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు.

అధిక ఉష్ణోగ్రతల నమోదు అవుతున్న నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రాల వద్ద షామియానా, త్రాగునీరు, మరుగుదొడ్లు, దివ్యాంగులకు వీల్ చైర్స్ ర్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం కొరకు పత్రికా ప్రకటన, పాంప్లెంట్లు,బ్యానర్లు తదితర అనుమతుల కొరకు ఎం సి ఎం సి కమిటీ ద్వారా ముందస్తు అనుమతులు పొందాలని ఆమె తెలిపారు. ఈ పత్రికా సమావేశంలో డి వేణుగోపాల్, ఎన్నికల సూపర్డెంట్ ధారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు నియోజకవర్గం పోలింగ్ సిబ్బంది శిక్షణకు తప్పనిసరిగా హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్29: కొత్తగూడెం, అశ్వారావుపేట పిఓ ఏపీ ఏ పీ ఓ మ ఓ పి ఓ లకు పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ సిబ్బంది శిక్షణ నిమిత్తం కొత్తగూడెం, అశ్వారావుపేట పి ఓ ఏ పీ ఓ ఓ పి ఓ లు 30-04-2024, 01-05-2024, 02-05-2024, 03-05-2024 తేదీలలో ఖమ్మం పట్టణం లోని ఎస్ ఆర్ %డ% బి జి ఎన్ ఆర్ కాలేజ్ నందు హాజరు కాగలందులకు తెలియచేయనైనది. శిక్షణ ప్రతీ రోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుంది. పై వారందరూ ఎవరికి కేటాయించిన తేదీలలో వారు తప్పనిసరిగా శిక్షణా కార్యక్రమానికి హాజరు కావలసిందిగా జిల్లా ఎన్నికల అధికారి భద్రాద్రి కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలియజేశారు. భద్రాచలం, పినపాక ఇల్లందు పి ఓ ఏ పీ ఓ లకు మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పోలింగ్ సిబ్బంది శిక్షణ నిమిత్తం భద్రాచలం ఇల్లందు పి ఓ ఏ పీ ఓ లు 30-04-2024, 01-05-2024, పినపాక %ూా ,ూూా%లు 01-05-2024, 02-05-2024 తేదీలలో శిక్షణ ఇవ్వడం కొరకు గత అసెంబ్లీ ఎన్నికలలో శిక్షణ ఇచ్చిన శిక్షణ కేంద్రాలలో(ఇల్లందు నియోజకవర్గ సిబ్బందికి టి టి డబ్ల్యూ ఆర్ జె ఆర్ కాలేజీ సుదిమళ్ళ, భద్రాచలం నియోజకవర్గ సిబ్బందికి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ పినపాక నియోజకవర్గ సిబ్బందికి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ మణుగూరు లో శిక్షణకు హాజరు కాగలందులకు తెలియచేయనైనది. శిక్షణ ప్రతీ రోజు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుంది. పై వారందరూ ఎవరి కేటాయించిన తేదీలలో శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా తెలియజేశారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



రామకృష్ణాపూర్ ఏప్రిల్ 29 (వాయిస్ టుడే) త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని 14, 15వ వార్డులలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, నాయకులు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పిన్నింటి రఘునాథ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, ఒడ్నాల శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, బింగి శివ కిరణ్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ అఫ్జల్ (లాడెన్) కనకరాజు పాల్గొన్నారు.




## వృత్తి శిక్షణాధ్యాపకులకు గౌరవ వేతనం అందజేసిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కె. బసవయ్య

. భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్29: సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో వివిధ సింగరేణి కాలనీల సేవా సెంటర్ లలో నిర్వహిస్తున్న వృత్తి విద్యాకోర్స్ల శిక్షణాధ్యాపకులకు ఈ రోజు సింగరేణి ప్రధానకార్యాలయంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కె.బసవయ్య తన ఆఫీస్ ఛాంబర్ లో గౌరవ వేతన చెక్కులను అందజేశారు. కార్పొరేట్ ఏరియా పరిధిలోని బాబు క్యాంప్, ప్యూన్ బస్తి, గాజులరాజం బస్తి, హనుమాన్ బస్తి, గౌతమ్ నగర్ పాత కొత్తగూడెంలోని మహిళలకు మగ్గం, టైలరింగ్, బ్యూటీషియన్, స్పోకెన్ ఇంగ్లీష్ ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ ఇచ్చిన సుజాత, స్వాతి, మాధవి స్వర్ణలత, ఎండి యాకుబీ, దార కవిత, రుబీన బేగమ్, పారిజాతకి జిఎం(పర్సనల్) వెల్ఫేర్ &ఆర్సి కె.బసవయ్య చెక్కుల రూపంలో పారితోషికం అందజేశారు. అనంతరం 2019-20, 2020-21, 2022-23 సంవత్సరాలలో సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ తీసుకుని పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి " ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ- హైదరాబాద్" వారిచే జారీచేసిన సర్టిఫికెట్ల ను కూడా అంధించారు.

అనంతరం 10 సంవత్సరాల సుధీర్ఘముగా జనరల్ మేనేజర్ గా పదవీ భాధ్యతలు నిర్వహిస్తూ ఈ నెల 30 వ తారీఖున పదవీ విరమణ పొందుతున్న జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కే.బసవయ్య ని సేవా సభ్యులు శాలువా, పుష్పగుచ్చం జ్ఞాపికతో ఘనముగా సత్కరించి .కే.బసవయ్య సింగరేణి సేవాసమితి ద్వారా సేవా సభ్యులకు ఎన్నో వృత్తి విద్యా కోర్సులను నేర్చుకోవటం కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ & ఆర్సి కె.బసవయ్యతో పాటు సూపర్ బజార్ ఎండి పి.సామ్యూల్ సుధాకర్, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ , సేవ సెక్రటరీ మునీల శిక్షణాధ్యాపకులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా ఫిల్టర్ ఇసుక టిప్పర్ పట్టివేత



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : నవాబ్ పేట: మండల పరిధిలోని రుద్రారం గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి ఫిల్టర్ ఇసుక తీసుకుని వెళ్తున్న టిప్పర్ ను స్థానిక పోలీసులు హెడ్ కానిస్టేబుల్ సురేష్ బాబు, హెూం గార్డు శెట్టి నాయక్ లు అనుమతులు లేకుండా వెళ్తున్న టిప్పర్ ను గస్తీ తిరుగుతూ పట్టుకుని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై అభిషేక్ రెడ్డి టిప్పర్ యజమాని సత్యనారాయణ పై కేసు నమోదు చేసి తహశీల్దార్ కు బైండోవర్ చేసినట్లు మీడియా ద్వారా తెలిపారు.ఎస్సై అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ ఫిల్టర్ ఇసుక తయారు చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వాహనాలను సీజ్ చేసి యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గృహ కట్టడాలకు.ప్రభుత్వ భవనాలు కట్టడాలకు సహజ సిద్ధంగా ఏర్పడిన ఇసుక రీచ్ లలో ఉచితంగా సరఫరా చేసే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది అని అన్నారు.ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలుఉంటాయని సూచించారు.

## పాలమూరు పార్లమెంటు అభ్యర్థి.డి.కే.అరుణమ్మను ఎదుర్కొనే ధైర్యం లేక ఓటమి భయంతో తప్పుడు ప్రచారం సృష్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మక్తల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ రాజగౌడ్



మక్తల్ ఏప్రిల్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా బిజెపి అభ్యర్థి డీ.కే.అరుణమ్మ గారి జనాదరణ చూసి ఓటమి భయంతో వివిధ వాట్సాప్ మాధ్యమాలలో తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం 28.4.2024 నాటి తేదీవేసి భారతీయ జనతా పార్టీ మక్తల్ నియోజకవర్గం అనేటటువంటి ఒక లెటర్ ప్యాడ్ సృష్టించి చిరునామా అడ్రస్ లేకుండా బిజెపి అభ్యర్థి శ్రీమతి.డీ.కే.అరుణమ్మ గారి పైన అసహనం వ్యక్తం చేస్తున్నట్టు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జే.పీ.నడ్డా గారికి లెటర్ రాస్తున్నట్టు తప్పుడు వార్తలు సృష్టిస్తున్నారు అరుణమ్మ గారిని ఎదిరించే ధైర్యం లేక స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక మహిళా అని చూడకుండా నోటికి వచ్చినట్టు మాట్లాడటం పాలమూరు కేంద్రానికి నాలుగు సార్లు రావడం వారి దృష్టికి పార్లమెంట్ సీటు బిజెపికి ప్రతి సర్వేలో సనుకూలంగా వస్తున్న వార్తలను తట్టుకోలేక వివిధ సోషల్ మీడియా మాధ్యమాలలో తప్పుడు ప్రచారాలను సృష్టిస్తున్నారు దయచేసి బిజెపి కార్యకర్తలారా అధైర్య పడకుండా సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను తిప్పి కొట్టి అరుణమ్మ గారి గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త సైనికులుగా పని చేయాలని కోరుకుంటున్న

## 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అరెస్ట్

### కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

వరంగల్ ఏప్రిల్ 29 (వాయిస్ టుడే ) గ్రేటర్ వరంగల్ నగరంలోని అండర్ రైల్వే గేట్ 40వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ మరుపల రవి అరెస్ట్ అయిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఈ మేరకు వరంగల్ ఎసిపి నందిరాం నాయక్ తెలిపిన వివరాల ప్రకారం గత ఫిబ్రవరి 17న పసునూరి అరవింద్ తండ్రి పేరు గోపి , ఉర్సు వరంగల్ కు చెందిన పిర్యాదిదారుడు తన తాత కీ.శే.ఆగయ్య వాటాకు, కరీమాబాద్, కుమ్మరి వాడ నందు 212 గజాల ఫ్లాట్ కలదు. తేది 18-05-2012 రోజున తన పెద్దనాన్న పసునూరి ఎల్లస్వామి మరియు పసునూరి రాజేంద్ర ప్రసాద్ తన చిన్న తనములో మా తాత ఎర్రయ్య ను సంప్రదించి కరీమాబాద్ కుమ్మరివాడ లో తన నాన్న గోపి పేరు మీద వున్నా ఇంటి నెంబర్ 17-5-619 గలదానిని కొనుగోలు చేయడానికి అగ్రిమెంట్ కుదుర్చుకొని, కొంత డబ్బు ఇచ్చినామనే కారణముతో మరియు మేము స్తానికంగా లేనిది అదనుగా బావించి తేదీ 12-02-2024 రోజున సమయం అందాజ 2 గంటల సమయములో అతను కరీమాబాద్ కుమ్మరివాడ లో వున్నా తన ప్లాట్ వద్ద వుండగా , స్థానిక కర్పోరేటర్ మరుపల్ల రవి సపోర్ట్ తో తన పెద్దనాన్న ఎల్ల స్వామి , పెద్దమ్మ ఎలీషా మరియు వారి కొడుకులు విక్రమ్, బాలకృష్ణ, తనను ఉద్దేశించి ఇంటి ప్లాట్ అమ్ముకొని ఇప్పుడు మాది అంటున్నారు, ఈ భూమి నుండి వెళ్లకపోతే చంపుతానని కులం పేరుతో తిట్టి నువ్వు ఎంత నీ బతుకెంత రా అని అవమాన పరిచినారని దరకాస్తు ఇచ్చిన విషయములో నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రోసిటేస్ చట్టం ప్రకారం కేసు నమోదు అయినది . బి. నంది రాం, ఏసిపి వరంగల్ విచారాన చేసి నిందితుడు మరుపల్ల రవి ని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పర్చినట్లు ఎసిపి తెలిపారు.

## దుకాణాదారులు వస్త్ర సంచులను ప్రోత్సహించాలి

### మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్



తొర్రూరు , ఏప్రిల్ 29 వాయిస్ టుడే : ప్లాస్టిక్ పై సమరం సాగించాలని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని కమిషనర్ శాంతి కుమార్ అన్నారు. సోమవారం నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు అమ్ముతున్న దుకాణాలలో సోదాలు నిర్వహించారు వారికి సుమారుగా 500 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జులై ఒకటో తారీకు 2022 నుండి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వస్తువులు ఉత్పత్తులపై కేంద్రం నిషేధించిన విషయం తెలిసిందే భారత ప్రభుత్వ పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఉత్తర్వుల ప్రకారం 120 మైక్రాన్స్ కన్న తక్కువ మందంగల ప్లాస్టిక్ కవర్లు బ్యాగులు గ్లాసులు ప్లేట్లు, ఇయర్ బర్డ్స్, వాడిన నిలువచేసిన దిగుమతి చేసుకున్న, పంపిణీ చేసిన వెయ్యి నుండి 25 వేల రూపాయల వరకు జరిమానాలు విధిస్తామన్నారు. వారి షాపు లైసెన్సులు రద్దు చేయబడతాయని అన్నారు. అలాగే మున్సిపల్ సిబ్బంది వీధి వ్యాపారులకు జ్యూట్ బ్యాగులను అందజేశారు. ఇక నుండి ముమ్మరంగా తనిఖీలు చేపట్టనున్నామని. ప్లాస్టిక్ రహిత సమాజం గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని దీనికి ప్రతి ఒక్కరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. 2019 మున్సిపల్ చట్ట ప్రకారం ప్లాస్టిక్ వినియోగిస్తున్న దుకాణాలపై ఇకనుంచి ముంబారంగా తనిఖీలు చేపడతామని మున్సిపల్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణదారులు తమ లైసెన్స్ ఫీజులను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు. చేసు కొనని ఎడల వారి దుకాణం సీజ్ చేయబడుతుందని అన్నారు. దుకాణ యజమానులు తడి పొడి చెత్తను వేరు చేసి తమ సొంత డబ్బాలను దుకాణం ముందు ఏర్పాటు చేసుకోవాలన్నారు. షాపునకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందజేయాలని ఈ నియమాలను ఉల్లంఘించిన వారికి రూపాయలు వెయ్యి నుండి పదివేల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాజు, వార్డ్ ఆఫీసర్ కిరణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బిజెపికి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్థానం లేదు

- రఘురామ్ రెడ్డి గెలుపు ఖాయం
- కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు శ్రమించాలి
- బూత్ కమిటీ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మరోసారి గద్దెనెక్కేందుకు కుట్ర చేస్తున్న బిజెపికి తెలంగాణలోనూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ స్థానంలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ మీటింగ్ హాల్లో సోమవారం జరిగిన కొత్తగూడెం పట్టణ బూత్ కమిటీ సభ్యులు, భాద్యుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల పొత్తును జనం ఆదరిస్తున్నారని, కాంగ్రెస్, కమ్యూనిస్టులవైపే జిల్లా ప్రజానీకం ఉన్నారని ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని, అవే ఫలితాలు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పునరావృతం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీది ఈడీ, ఐటి, కార్పొరేట్ శక్తుల బలమని ఇండియా కూటమిది ప్రజా బలమన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, వేర్వేరుగా పోటీ చేస్తున్నప్పటికీ వారి మధ్య అంతర్గ ఒప్పందం కుదిరిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గద్దెనెక్కితేనే పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుంది అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపుకోసం సిపిఐ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, బిజెపి, బిఆర్ఎస్ వైఫల్యాలని ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయాలనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యుల కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెద్దాడ నగేష్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయకుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.